

ఉచిత ఇంటర్న్‌షిప్ : వీసీ


ఒప్పంద పత్రాల మార్పిడి..

అనంతపురం సెంట్రల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సు విద్యార్థులకు ఉచిత ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ సుదర్శనరావు తెలిపారు. బెంగళూరు రోమన్ టెక్నాలజీ సంస్థతో గురువారం వీసీ, రిజిస్ట్రార్ క్రిష్ణయ్య ఇంటర్న్‌షిప్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ పరిధిలోని విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా ఉచితంగా ఇంటర్న్‌షిప్ అందించడానికి వివిధ సంస్థలతో ఎంఓయులు చేసుకుంటున్నట్లు వీసీ తెలిపారు.


ఆర్‌ఎఫ్ రోడ్డులో విద్యుద్దీపాలంకరణలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం

వైకుంఠవాసా.. గోవిందా..!

నేడు ముక్కోటి ఏకాదశి ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు


గరుడవాహనంపై గోదా రంగ నాయకులు


అనంతపురం పాతూరు చెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు

అనంతపురం కల్చరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు భక్తులు సిద్ధమయ్యారు. జిల్లా వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వార దర్శనం కోసం క్యూ లైన్లలో ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అనంతపురం నగరంలోని పాతూరు చెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం రాత్రి 11.30 గంటల నుంచే వైకుంఠ ద్వారాలను తెరిచారు. దీంతో స్వామి దర్శనానికి భక్తులు రాత్రికే తరలివచ్చారు. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. ఒక్కో ఏకాదశిది ఒక్కో ప్రత్యేకత. కానీ మార్గశిర మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైనదని పురాణాలు చెబుతున్నాయి. ఆ రోజున భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి, అంకితభావంతో సేవిస్తారు. ముక్కోటి ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, స్వర్గద్వార ఏకాదశి, పుత్రదా ఏకాదశి అని పిలుస్తారు. శ్రీమహావిష్ణువు కొలువైవున్న వైకుంఠ ద్వారాలు ఈ రోజున తెరుస్తారని భక్తుల విశ్వాసం. దక్షిణాయనంలో యోగనిద్రలోకి వెళ్లిన విష్ణువు, ముక్కోటి ఏకాదశి రోజున మేల్కొంటారని, ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారని విశ్వాసం. వైకుంఠ ఏకాదశినాడు తెల్లవారుజాము నుంచి వైష్ణవాలయాల్లో ఉత్తరద్వారం గుండా స్వామివారి దర్శనంకోసం భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ముక్కోటి ఏకాదశినాడు శ్రీమహావిష్ణువు గరుడవాహనంపై మూడుకోట్ల దేవతలతో కలిసి భేలోకానికి వచ్చి దర్శనమిస్తారని భక్తుల విశ్వాసం.

సాఫ్ట్‌వేర్ కూలీలు..!

బాలాపురం పంచాయతీలో వింత

- సింగిల్ జాబ్ కార్డుతో భారీగా దోపిడీ
- వైసీపీ హయాంలో ఉపాధి సిబ్బంది అక్రమాలు



ఈ బిల్లులలో కొందరు సాఫ్ట్‌వేర్ కూలీలు

పుట్లూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఆకాశమే హద్దు అన్నట్లుగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ఎక్కడ అవకాశం చిక్కితే అక్కడ దోచుకున్నారు. కూలీలకు ఉపయోగపడాల్సిన ఉపాధి పథకాన్ని వదల్లేదు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రైవేటు ఉద్యోగుల పేరిట జాబ్‌కార్డులు సృష్టించి నకిలీ బిల్లులు పెట్టారు. పుట్లూరు మండలం బాలాపురం పంచాయతీలో సుమారు వంద నకిలీ జాబ్ కార్డులు సృష్టించి రూ.లక్షలు దోచుకున్నారు. వైసీపీ హయాంలో ఓ టెక్నికల్ అసిస్టెంట్, కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ తరహా మోసాలకు పాల్పడ్డారు. పనులకు రానివారు, ఊరిలో లేనివారి పేరిట సింగిల్ జాబ్‌కార్డులు పుట్టించారు. బాలాపురం పంచాయతీలో సుమారు 800 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇందులో వంద వరకూ సింగిల్ జాబ్‌కార్డులు ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగుల పేరిట వీటిని తయారు చేయించి, బిల్లులు కాజేశారనే ఆరోపణలు ఉన్నాయి. బాలాపురం, పి. చింతలపల్లి, ఎస్సీకాలనీలో ఎక్కువ మంది ప్రైవేట్ ఉద్యోగులు ఉన్నారు.

నీకింత.. నాకింత..

బాలాపురం పంచాయతీలోని పలువురు యువకులు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, ముంబై తదితర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. సెలవు రోజుల్లో ఊరికి వచ్చి వెళుతుంటారు. ఆ సమయంలో మస్టర్లలో సంతకాలు పెట్టించుకుని, బిల్లులు పెడుతున్నారని సమాచారం. బిల్లులు మంజూరైన వెంటనే ఒప్పందం ప్రకారం 60:40 నిష్పత్తిలో వాటాలు వేసుకుంటారని తెలిసింది. బిల్లులు ఖాతాల్లో జమ అయిన మరుక్షణమే ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా సెటిల్‌మెంట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఉపాధి సిబ్బంది ఇలా దొడ్డిదారిన రూ.లక్షలు సంపాదించారని సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు భారీగా డిమాండ్ ఉండటానికి ఈ తరహా దోపిడీనే కారణమనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. వీరి పేరిట దోపిడీ జరిగిందని సమాచారం. వైసీపీ హయాంలో ఈ ఒక్క పంచాయతీలో రూ.3 కోట్ల పనులు జరిగాయి. ఇందులో పక్కదారి పట్టిన సొమ్ము ఎంతో విచారించాల్సిన అవసరం ఉంది.


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

సమాచార హక్కుచట్టంతో..

ఉపాధి హామీ బిల్లుల విషయంలో పి.చింతలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరారు. దీంతో ఉద్యోగుల పేరిట జరుగుతున్న దోపిడీ బయట పడింది. ఏడాది క్రితం సమాచారం కోరినా, అప్పటి వైసీపీ ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో అధికారులు సమాచారం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమాచారాన్ని అధికారులు ఇచ్చారు. దీంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, దీంతో లోకాయుక్తకు ఫిర్యాదుచేసినట్లు సమాచారం.

నా హయాంలో జరగలేదు..



పుట్లూరు మండలానికి ఏపీఓగా నేను రాకముందు జరిగిన అవినీతి గురించి నా దృష్టికి రాలేదు. కొందరు వ్యక్తులు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరడంతో అందజేశాము. బాలాపురం పంచాయతీలో సింగిల్‌జాబ్‌కార్డులు ఉన్న మాట వాస్తవమే. వాటిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎంతమంది ఉన్నారన్నది విచారించాల్సి ఉంది. వీటిపై గతంలోనే ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు తెలిసింది.


- చెన్నకేశవులు, ఏపీఓ

ఇదేం తీరు..!

కౌన్సిల్ సమావేశం నిర్వహించని పాలకవర్గం

- రెండు నెలలుగా స్పందించని మున్సిపల్ చైర్మన్
- రూ.40 కోట్ల బడ్జెట్ ఆమోదం పెండింగ్
- కళ్యాణదుర్గంలో వైసీపీ నేతల కుట్ర రాజకీయం

కళ్యాణదుర్గం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాల్సిన పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రెండు నెలలుగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించకుండా వైసీపీ కౌన్సిలర్లు రాజకీయం చేస్తున్నారు. మున్సిపాలిటీలో మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా, వీరిలో 13 మంది వైసీపీ వర్గీయులు, 11 మంది టీడీపీ వారు ఉన్నారు. వైసీపీ చేతిలోనే చైర్మన్ పీఠం ఉంది. కానీ రాష్ట్రంలో అధికారం మారడం, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతుండటంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని టీడీపీ విమర్శిస్తోంది. అందుకే నవంబరు, డిసెంబరులో కౌన్సిల్ సమావేశం నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిల్ మీటింగ్ తేదీలను నిర్ణయించాలని చైర్మన్‌కు, కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులు లేఖలను పంపినా.. వారి నుంచి స్పందన రావడం లేదు.


కళ్యాణదుర్గం పాత బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు

ఆ ఇద్దరే..

మున్సిపల్ కౌన్సిలర్లలో ఇద్దరు మాజీ మంత్రి ఉష శ్రీచరణ్ ప్రధాన అనుచరులు ఉన్నారు. కౌన్సిల్ సమావేశం జరగనివ్వకుండా వారే అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డిసెంబరు నెలలో రూ.40 కోట్ల మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలపాల్సి ఉంది. అభివృద్ధి అంశాల గురించి చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. బడ్జెట్‌కు ఆమోదం తెలపాల్సిన పాలకవర్గం.. నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

ప్రభుత్వానికి నివేదిక..?

మున్సిపాలిటీలో ఎమ్మెల్యే అమిలినేని ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. పాత బస్టాండు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువ పనులు రూ.2.35 కోట్లు, ఇతర ప్రాంతాల్లో కల్వర్టు, డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం రూ.6.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పాత బస్టాండ్ వద్ద కల్వర్టు పనులు సగం వరకు పూర్తి అయ్యాయి. కంపోస్టు యార్డులో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను శుద్ధి చేస్తున్నారు. కౌన్సిల్‌లో బడ్జెట్‌కు ఆమోదం లభిస్తే మరింత అభివృద్ధి సాధ్యమౌతుంది. ఇలాంటి సమయంలో సమావేశమే నిర్వహించకుండా మొండికేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు సిద్ధమయ్యారు.

అభివృద్ధిని అడ్డుకోవాలనే..



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యం లో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఎలాగైనా అభివృద్ధిని అడ్డుకోవాలన్న అక్కసుతోనే వైసీపీ వారు రెండు నెలల నుంచి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడం లేదు.

- అనిత, 16వ వార్డు కౌన్సిలర్

స్పందించడం లేదు..



నవంబరు, డిసెంబరులో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగలేదు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి తేదీని తెలపాలని కోరుతూ చైర్మన్‌కు లేఖ పంపినా సమాధానం రాలేదు. రిజిస్టర్ పోస్టు పంపిన లేఖను వెనక్కి పంపించారు. ఇక్కడ జరిగే విషయాల గురించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నాం.

- వంశీకృష్ణ భార్గవ్, మున్సిపల్ కమిషనర్

అసూయపడుతున్నారు..



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మున్సిపాలిటీ జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు అసూయపడుతున్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యం. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోంది. దీన్ని జీర్ణించుకోలేక వైసీపీ వర్గీయులు కౌన్సిల్ సమావేశం నిర్వహించడంలేదు. వారి తీరును ప్రజలందరూ గమనించాలి.

- రాధికా రాణి, 20వ వార్డు కౌన్సిలర్

అప్పటి మంత్రి చేసిందేమీ లేదు..



వైసీపీ హయాంలో మంత్రిగా ఉన్న ఉష శ్రీచరణ్ మున్సిపాలిటీ అభివృద్ధికి చేసింది ఏమీ లేదు. ఇప్పుడు అభివృద్ధి జరుగుతుంటే సహకరించాల్సింది పోయి కుట్ర చేస్తున్నారు. రెండు నెలల నుంచి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడం లేదు.

- మహాలక్ష్మి, 18వ వార్డు కౌన్సిలర్

కోత బియ్యం..!

బస్తాకు 5 కిలోలు తక్కువ.. ఇబ్బంది పడుతున్న రేషన్ డీలర్లు


ఓ బస్తాలో 46 కేజీలు వచ్చిన బియ్యం

రాప్తాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతి నెలా పేదలకు ఇచ్చే చౌక బియ్యంలో కోత విధిస్తున్నారు. బస్తాకు నాలుగైదు కిలోల బియ్యం తూకం తక్కువగా వస్తోంది. దీంతో గ్రామాల్లో బియ్యం సరఫరా చేసే డీలర్లు ఇబ్బంది పడుతున్నారు. రాప్తాడు మండలంలోని 16 పంచాయతీల్లో 12,774 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులకు రేషన్ ఇచ్చేందుకు 32 ఎఫ్‌పీ షాపులు ఉన్నాయి. ప్రతి నెలా ఒక మనిషికి 5 కిలోల బియ్యం ప్రకారం ప్రభుత్వం సరఫరా చేస్తోంది. కానీ స్టాక్ పాయింట్ నుంచి ఎఫ్‌పీ షాపుల వద్దకు వచ్చేలోగా 50 కిలోల బస్తాలో 2 నుంచి 5 కిలోల కోత పడుతోంది. ఆ మేరకు కార్డుదారులకు తక్కువగా సరఫరా అవుతోంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని డీలర్లు అంటున్నారు. రేషన్ కార్డులకు అవసరమైన బియ్యం ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్‌కు వస్తుంది. అక్కడి నుంచి లారీల్లో స్టాక్ పాయింట్‌లకు చేరుతుంది. ఆ తరువాత కోటా ప్రకారం ఎఫ్‌పీ షాపులకు పంపుతారు. అక్కడే తక్కువ తూకాలు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

తక్కువ వస్తున్నాయి..

ఒక్కో బస్తాలో 50 కిలోల బియ్యం ఉండాలి. కానీ ఒక్కో బస్తాలో ఒకరకంగా తూకాలు వస్తున్నాయి. బస్తాకు రెండు నుంచి 5 కిలోల వరకూ తక్కువ వస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- గోపాల్, పాలచెర్ల డీలర్

ఒకటి రెండు కిలోలే..

ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం మొదట స్టాక్ పాయింట్‌కు వస్తుంది. ఆ తరువాత స్టాక్ పాయింట్ నుంచి ఎఫ్‌పీ షాపులకు సరఫరా అవుతాయి. ఈ క్రమంలో ఒకటి రెండు కిలోలు మాత్రమే తక్కువ వస్తాయి.

- జ్యోతి, సీఎస్‌డీటీ, రాప్తాడు


బోసిపోయిన ఈవెంట్ జరగాల్సిన ప్రాంతం

డాకు మహరాజ్ రాలేదు..!

తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు

వివరాలు 5వ పేజీలో...

తగ్గిన పప్పుశనగ ధర

పక్షం రోజుల్లో మార్కెట్‌కు కొత్త సరుకు

రేటు మరింత తగ్గే ప్రమాదం (5లో)



మురుగునీటి కొళాయి..!


పిన్నేపల్లిలో మురుగునీటిలో పబ్లిక్ కొళాయి

యాడికి మండలం పిన్నేపల్లిలో మురుగునీటి కాలువ పక్కనే తాగునీటి కొళాయిని ఏర్పాటు చేశారు. ఈ కొళాయి ఊరి నడిబొడ్డున ఉంది. చాలా మంది గ్రామస్థులు ఈ నీటిలో వంటకు, తాగేందుకు వాడుతారు. అపరిశుభ్ర వాతావరణంలో నీరు కలుషితమౌతోంది. తరచూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్‌ను పక్కకు మార్చాలని, లేదంటే కొళాయి చుట్టూ సిమెంటు దిమ్మె నిర్మించి, నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

- ఆంధ్రజ్యోతి, యాడికి

ప్రత్యేక నిధులు ఇవ్వండి: అంబికా

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టుపరిశ్రమల అభివృద్ధి కోసం రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సెంట్రల్ సిల్క్ బోర్డు వైస్ ఛైర్మన్, బోర్డు సభ్యులకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విన్నవించారు. బెంగుళూరులో గురువారం సెంట్రల్ సిల్క్ బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ అంబికా హాజరయ్యారు. ఏపీలో పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు చేశారు. ఆయా అంశాలపై సిల్క్ బోర్డు వైస్ ఛైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టు రైతులకు ఇన్సెంటీవ్‌లు అందించేలా చూడాలని కోరారు. రీలింగ్ యూనిట్‌లకు జీఎస్టీని రద్దు చేయాలని, రేకుల షెడ్డు నిర్మాణ నిధులను రూ.4.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని విన్నవించారు. హిందూపురం పట్టు గూళ్ల మార్కెట్‌కు రూ.8 కోట్లు, పలమనేరు పట్టుగూళ్ల మార్కెట్‌కు రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ అంబికా

ప్రకృతి పరవశం

నారు మళ్లు..
నీటి కయ్యలు..
దమ్ముచేసిన భూములు..
చెక్కిన గెనాలు..
చేను నిండా జనాలు..
బీళ్లకు పండగొచ్చింది..

ఎక్కడికెళ్లారో ఇన్నినాళ్లు..
ఏడ ఉన్నారో ఇన్నేళ్లు..
మళ్లీ వచ్చారు..
అనుకోని అతిథులు..
తెల్లతెల్లాని కొంగలు..
దమ్ముచేసిన చేలల్లో..
గుంపులుగుంపులుగా చేరి..
గుసగుసలాడుకుంటున్నారు..
రైతులతో.. ఊసులాడుతున్నారు..
నేస్తాలై..


తవళం ఆంజనేయస్వామి గుడి వద్ద పొలాల్లో కొంగల గుంపులు

నిన్నటిదాకా అవన్నీ బీడుభూములు. బీడుబారిపోయిన భూములు. జలం పొంగింది. బీళ్లను తడిపింది. అన్నదాతల్లో ఉత్సాహం నింపింది. ఆనందంగా పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. తనకల్లు మండలంలోని చెన్నరాయస్వామి గుడి (సీజీ) ప్రాజెక్టు ఖరీఫ్‌లో పూర్తిగా నిండిపోయింది. ఆయకట్టుకు నీరు వదిలారు. దీంతో రైతులు వరి విస్తారంగా సాగుచేస్తున్నారు. అందుకు భూములను దమ్ము చేసుకుని, వరి నాట్లకు సిద్ధం చేసుకున్నారు. ఎక్కడి నుంచో కొంగల గుంపులు వచ్చి చేరాయి. భూమిలో నుంచి వచ్చే పురుగులను తింటూ రోజంతా భూముల్లోనే ఉంటున్నాయి. ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. తనకల్లు మండలంలోని తవళం గ్రామం వద్ద ఆంజనేయస్వామి ఆలయ సమీపాన భూముల్లో కొంగల గుంపులు చేరాయి. వాటిని చూసి జనం మైమరచిపోతున్నారు.

-తనకల్లు(ఆంధ్రజ్యోతి)



సంక్రాంతికి వస్తున్నాం..!

బడి నుంచి విద్యార్థుల ఊరి బాట

ఊరికి, ఇంటికి దూరంగా వచ్చేసిన బడి పిల్లలకు ఒక్కసారిగి రెక్కలు వచ్చాయి. సంచులు సర్దుకుని హాస్టల్ గదుల నుంచి రివ్వున గూటికి ఎగిరిపోయాయి. బస్సులో సీటు దొరకగానే.. 'సంక్రాంతికి వస్తున్నాం..' అని తల్లిదండ్రులు, స్నేహితులకు సందేశం పంపించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు శుక్రవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. దీంతో పండుగ కోసం ఊళ్లకు వెళ్లేవారితో జిల్లా వ్యాప్తంగా బస్టాండులన్నీ కిటకిటలాడాయి. బస్సు కనిపించగానే పరుగున వెళ్లి చుట్టుముట్టేశారు. కిటికీల నుంచి జేబు రుమాలు, సంచులు సీట్లలోకి విసిరేసి 'సంప్రదాయ రిజర్వేషన్' చేసేసుకున్నారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ రద్దీ కొనసాగింది. పండుగ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు రీజియన్‌లోని 7 డిపోల నుంచి 266 స్పెషల్ బస్సు సర్వీసులను వివిధ ప్రాంతాలకు నడుపుతున్నారు. అయినా, విద్యార్థులు, వారిని తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులు, సాధారణ ప్రయాణికుల రద్దీకి అవి సరిపడలేదు.











ఊర్లకు వెళ్లేందుకు అనంతపురం బస్టాండుకు చేరుకుంటున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

- ఆంధ్రజ్యోతి, అనంతపురం కల్చరల్

సంక్రాంతికి స్పెషల్ రైళ్లు



గుంతకల్లు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు గురువారం తెలిపారు. సికింద్రాబాద్-అరిసికెరె (నంబరు 07231) ప్రత్యేక రైలు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 7-05 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అరిసికెరెకు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు (నంబరు 07232) అరిసికెరెలో ఈ నెల 11న మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం ఏడున్నరకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. సికింద్రాబాద్-అరిసికెరె (నంబరు 07233) ప్రత్యేక రైలు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 7-05 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అరిసికెరెకు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు (నంబరు 07234) అరిసికెరెలో ఈనెల 11న మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ రెండు రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, సేడం, క్రిష్ణ, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్‌బనవూర్, తుమకూరు స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తాయి. ఎస్ఎంవీటీ బెంగళూరు-కలబురగి (నంబరు 06519) ప్రత్యేక రైలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఎస్ఎంవీటీ బెంగళూరు స్టేషన్‌లో రాత్రి 9-15 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు ఉదయం 7-40 గంటలకు కలబురగికి చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు (నంబరు 06520) కలబురగిలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఉదయం 9-35 గంటలకు బయలుదేరి ఆయా రోజుల్లో రాత్రి 8 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూరు స్టేషన్‌కు చేరుకుంది. ఈ రైలు యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, క్రిష్ణ, యాద్గిర్, షాహాబాద్ స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది.

హంసఫర్ ఎక్స్‌ప్రెస్ మరో 7 వారాలు రద్దు

గుంతకల్లు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు మీదుగా వెళ్లే తిరుపతి-జమ్మూతావి-తిరుపతి హంసఫర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దును మరో ఏడు వారాలపాటు కొనసాగిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఉత్తర రైల్వే జోన్‌లోని జమ్మూ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల కారణంగా ఒక అప్ అండ్ డౌన్ ట్రిప్పు రైలును ఈనెల 7, 10 తేదీల్లో రద్దుచేశారు. పనులు పూర్తికానందున మరో ఏడు వారాలపాటు సర్వీసుల రద్దును కొనసాగించాలని నిర్ణయించారు. తిరుపతి-జమ్మూతావి ఎక్స్‌ప్రెస్ (నంబరు 22705) రైలును ఈ నెల 14, 21, 28, ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో, దీని తిరుగు ప్రయాణపు రైలును (నంబరు 22706) ఈనెల 17, 24, 31, ఫిబ్రవరి 7, 14, 21, 28 తేదీల్లో రద్దు చేశారు.

కత్తి కల్చర్..!

పురంలో వరుస కత్తిపోట్ల ఘటనలు
కత్తి దగ్గర పెట్టుకుని తిరుగుతున్న కొందరు
బెంబేలెత్తుతున్న జనం



హిందూపురం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలన పుణ్యమాని పట్టణానికి కొత్త సంస్కృతి వచ్చిపడింది. ప్రశాంతతకు మారుపేరైన హిందూపురంలో కత్తి కల్చర్ పురుడు పోసుకుంది. కొందరు కత్తులను దగ్గర పెట్టుకుని, తిరుగుతున్నారు. ఇటీవలిగా వరుస కత్తిపోట్ల ఘటనలే ఇందుకు నిదర్శనం. మండలంలో ఏడాది క్రితం రాత్రిపూట ద్విచక్రవాహనంలో వస్తున్న వ్యక్తిని దుండగులు అడ్డగించారు. అతడి వద్దనున్న డబ్బు, వాహనాన్ని లాక్కుని, గొంతుకోసి వెళ్లిపోయారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అతడిని అటుగా వెళ్తున్నవారు గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు.

మారని తీరు..

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇక్కడ పనిచేసిన పోలీసు అధికారులు అధిక శాతం సమయం వైసీపీ నాయకుల సేవలో తరించడానికి సరిపోయింది. నేరం జరిగినా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారు. దీంతో నేరస్థులు చెలరేగిపోయారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడినా కొంతమంది నేరస్థుల్లో భయంలేకుండా పోయింది. వారం క్రితం రౌడీషీటర్‌గా ఉన్న వ్యక్తి ఓ ఇంటి అద్దాలు పగులకొట్టాడు. మరో రౌడీషీటర్‌కు భయపడి నిందితుడిపై కేసు కట్టడానికి పోలీసులు నిరాకరించారు. దీంతో బాధితులు రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీనిని బట్టి ఇప్పుడు కూడా నేరస్థులు ఎంతగా రెచ్చిపోతున్నారో అర్థమవుతోంది.

ఆత్మరక్షణ కోసం చిన్నపాటి కత్తులు

ఎన్నడూలేని విధంగా హిందూపురంలో ఒక వర్గానికి చెందినవారు ఆత్మరక్షణ కోసం చిన్నపాటి కత్తులు ఉంచుకుంటున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పట్టణంలో ఐదు కత్తిపోట్ల ఉదంతాలు వెలుగు చూడగా.. అందులో ఇరువైపులా తొమ్మిదిమంది గాయపడ్డారు. కత్తి దాడుల నేపథ్యంలో జనం బెంబేలెత్తుతున్నారు. కత్తులతో సయ్యాట ఎక్కడికి దారితీస్తుందోనని పట్టణవాసులు భయపడుతున్నారు. వారం క్రితం ఆర్టీసీ కాలనీలో జరిగిన ఘటనను పరిశీలిస్తే అతడు నిత్యం కత్తి దగ్గర పెట్టుకుని తిరుగుతున్నట్లు పోలీసులే చెప్పడం గమనార్హం. హిందూపురంలో ఇంకెంతమంది కత్తులు పెట్టుకుని తిరుగుతున్నారోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. కత్తి కల్చర్ మంచిదికాదనీ, వెంటనే అరికట్టాలని జనం కోరుతున్నారు.

ఇటీవల కత్తిపోట్ల ఘటనలు ఇవీ..

- నాలుగు నెలల క్రితం మోతుకపల్లి వద్ద ఇద్దరు స్నేహితులు గంజాయి మత్తులో కత్తితో పొడుచుకున్నారు. కత్తితో గొంతు కోయడానికి సైతం ప్రయత్నించారు.
- ఇటీవల హిందూపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తికి గొంతు కోయడంతో తీవ్ర రక్తస్రావమై, ఆస్పత్రి పాలయ్యాడు.
- పట్టణంలోని రహమత్‌పురంలో ఇటీవల మూడు నెలల వ్యవధిలో మూడు ఘటనలు జరిగాయి. కత్తులతో గొంతు కోసుకుని, పొత్తి కడుపులో పొడుచుకుని తీవ్రగాయాలతో ఆస్పత్రుల పాలయ్యారు.
- తాజాగా ఆర్టీసీ కాలనీలో ఇలాంటి ఘటన జరిగింది. ఈనెల 7న అర్ధరాత్రి హిందూపురం-లేపాక్షి ప్రధాన రహదారిలోని కొల్లకుంట చెరువు కట్టకింద ముద్దిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తిని గొంతుకోసి హత్య చేయడానికి ప్రయత్నించారు. ఇవి మచ్చుకు మాత్రమే. గత ఐదేళ్లలో ఇలాంటివి చాలానే జరిగాయి.

టమోటా కిలో రూ.11

అనంతపురం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.11తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు గురువారం 630 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ.9, కనిష్ఠ ధర రూ.7 పలికినట్లు ఆయన తెలిపారు.

సదరం క్యాంపులు రద్దు

అనంతపురం టౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): జిల్లా సర్వజన ఆస్పత్రిలో సదరం మెడికల్ క్యాంపుల నిర్వహణను తాత్కాలికంగా రద్దు చేశామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. పింఛన్లకు సంబంధించిన వైకల్య మెడికల్ సర్టిఫికెట్ల జారీ కోసం వారానికి మూడురోజులు సదరం మెడికల్ క్యాంపులను ఆస్పత్రిలో నిర్వహించామని, ఇప్పటి వరకూ మంజూరు చేసిన సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ జరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త వైకల్య మెడికల్ సర్టిఫికెట్ల జారీని నిలిపేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి మళ్లీ ఆదేశాలు వచ్చిన తర్వాత తిరిగి సదరం మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. అప్పటివరకూ ఎవరూ సదరం సర్టిఫికెట్ల కోసం ఆస్పత్రికి రావద్దని సూచించారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన

ఆయిల్ ట్యాంకర్

13 గొర్రెల మృతి.. కాపరి పరిస్థితి విషమం


ప్రమాదంలో మృతిచెందిన గొర్రెలు

బత్తలపల్లి, జనవరి9(ఆంధ్రజ్యోతి): మండలంలోని జ్వాలాపురం స్టేజ్ సమీపాన గురువారం గొర్రెల మందపై ఆయిల్ ట్యాంకర్ దూసుకెళ్లడంతో 13 జీవాలు మరణించగా.. కాపరి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కోడేకండ్ల గ్రామానికి చెందిన ఓబుళపతి గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగించేవాడు. దినచర్యలో భాగంగా గురువారం గొర్రెలను మేపునకు తోలుకెళ్లాడు. జ్వాలాపురం స్టేజ్ సమీపాన గొర్రెలు రోడ్డు దాటుతుండగా ఆయిల్ ట్యాంకర్ వాటిపై దూసుకెళ్లింది. ప్రమాదంలో 13 గొర్రెలు మృతిచెందాయి. కాపరి ఓబుళపతి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అటుగా వెళ్లే వాహనదారులు 108 సాయంతో ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సోమశేఖర్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

వ్యవసాయ శాఖ మంత్రి ఆరా

ప్రమాద విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. గాయపడిన గొర్రెల కాపరికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాదంపై నివేదిక ఇవ్వాలని పశుసంవర్థక శాఖాధికారులను మంత్రి ఆదేశించారు.

ఆశా కార్యకర్త అనుమానాస్పద మృతి


నసీమా (ఫైల్)

హిందూపురం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మోడల్ కాలనీలో ఆశా కార్యకర్త నసీమా (40) బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు టూటౌన్ సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నసీమా 12ఏళ్ల క్రితం భర్త నుంచి విడిపోయి మేళాపురంలో నివాసముండేది. మోడల్ కాలనీకి చెందిన హైదర్‌తో పరిచయం ఏర్పడి, తరువాత అతడితో సహజీవనం చేస్తుండేది. హైదర్‌కు భార్య ఉంది. అందరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి దాటాక నసీమా ఇంటి పైకప్పునకు ఉరివేసుకుంది. ఉదయం హైదర్ నిద్రలేచి చూడగా.. నసీమా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. మృతదేహాన్ని కిందకు దించి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రూరల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని హిందూపురం ఆస్పత్రికి తరలించారు. నసీమాకు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు తబ్రేజ్.. తన తల్లిని హైదర్ చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని సీఐ అబ్దుల్ కరీం తెలిపారు.

యువతి పట్ల అసభ్య ప్రవర్తన

మగ్గాల నిర్వాహకుడిపై కేసు

ధర్మవరం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): కడపజిల్లా జమ్మలమడుగుకు చెందిన ఓ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పట్టణానికి చెందిన చేనేత మగ్గాల నిర్వాహకుడు ఆదిశేషుపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. జమ్మలమడుగుకు చెందిన హసీనాతో ఆదిశేషుకు సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. ధర్మవరంలో తనకు డబ్బు ఇవ్వాలని ఆమె.. ఆదిశేషుతో చెప్పింది. తాను పోలీసుననీ, డబ్బు ఇప్పిస్తానని అతడు నమ్మబలికాడు. కారులో జమ్మలమడుగుకు వెళ్లి ఆమెను పిలుచుకుని ఈనెల 8న ధర్మవరం వచ్చాడు. పట్టణ సమీపంలో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు ఆదిశేషుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చేలపై డ్రోన్లు..!

సాంకేతికతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

- జిల్లాకు 35 కిసాన్ డ్రోన్ల మంజూరు
- 80 శాతం రాయితీ వర్తింపు
- గత వైసీపీ పాలనలో ఒక్కటీ అందని వైనం

ధర్మవరం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి పెద్దపీట వేస్తాం, యాంత్రీకరణ పద్ధతి ద్వారా వ్యవసాయం రూపురేఖలు మారుస్తామంటూ గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు.. సభలు, సమావేశాలలో ఊదరగొట్టారు. మరో అడుగు ముందుకేసి కిసాన్ డ్రోన్లను రైతులకు అందిస్తామని సాక్ష్యాత్తు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోతలు కోశారు. ఐదేళ్లలో ఒక్కటంటే ఒక్కటి కూడా రైతులకు చేరువకాలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత వైసీపీ పాలనలో వ్యవసాయానికి జరిగిన నష్టాలను పూడ్చే పనిలో నిమగ్నమైంది. అందులో డ్రిప్, స్ప్రింక్లర్ల పరికాలను తొలి విడత కింద సబ్సిడీతో మంజూరు చేస్తోంది. వ్యవసాయానికి సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తూ కూటమి ప్రభుత్వం కిసాన్ డ్రోన్లను సబ్సిడీ కింద అందజేసేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాకు 35 కిసాన్ డ్రోన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తొలి విడతలో మంజూరు చేసింది.

కిసాన్ డ్రోన్లు పొందవచ్చు ఇలా..

భూములున్న రైతులు ఈ పథకానికి అర్హులు. 2.50 ఎకరాలకుపైగా భూమి ఉండాలి. ఐదు నుంచి పది మంది రైతులు కమిటీగా ఏర్పడాలి. డ్రోన్ ఆపరేటర్‌కు 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వయసు ఉండాలి. మెడికల్ ఫిట్‌నెస్ తప్పనిసరి. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. వారికి అమరావతిలోని ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులపాటు కిసాన్ డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ ఇస్తారు. అనంతరం వారికి ప్రభుత్వం పైలెట్ లైసెన్స్ అందజేస్తుంది. కిసాన్ డ్రోన్ ఆపరేటింగ్, మెకానిజంపై శిక్షణ ఇస్తారు.

సబ్సిడీతో పంపిణీ

కిసాన్ డ్రోన్లను సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు.



ప్రస్తుతానికి యూనిట్ ధర రూ.10 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో 80 శాతం అంటే రూ.8 లక్షలు సబ్సిడీ వర్తింపజేస్తారు. మిగిలిన రైతులు తమ వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. కిసాన్ డ్రోన్‌కు సంబంధించి అదనంగా నాలుగు బ్యాటరీలు, రెండు చార్జర్లు, నాలుగు నాజిల్స్, రెండు ల్యాండింగ్ గేర్స్, అదనపు ప్రొపెయిలర్స్ ఒక సెట్ (6), టూల్‌కిట్ 1, ఏడాదికి డ్రోన్‌కు వారెంటీ అందుతాయి.

మహిళలకు నమో డ్రోన్ పథకం

మహిళలను వ్యవసాయ రంగంలో కూడా భాగస్వాములను చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నమో డ్రోన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో డీఆర్‌డీఏ ద్వారా ఆరుగురు మహిళలను ఎంపిక చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి, ఎంపిక చేస్తామన్నారు. అందులో డ్రోన్ పైలెట్ ట్రైనీని ఎంపిక చేసి, డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణ కోసం అమరావతిలోని ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయానికి పంపుతామన్నారు. అక్కడ శిక్షణ ఇచ్చి పైలెట్ లైసెన్స్ అందజేస్తారన్నారు.



రైతు రాశిగా పోసిన టమోటాలు

ధర పతనం

ఆందోళనలో టమోటా రైతు

పెట్టుబడులు తిరిగిరాక ఇబ్బందులు.. పొలాల్లోనే వదిలేస్తున్న వైనం

ఇప్పుడు రూ.10 పలకడం కష్టమే

మూడునెలల క్రితం బహిరంగ మార్కెట్‌లో టమోటా ధర కిలో రూ.70 పలికింది, కానీ ఇప్పుడు రూ.10 కూడా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమోటా గ్రేడింగ్ బట్టి బాక్స్ (25కిలోలు) గరిష్ఠంగా రూ. 110, కనిష్ఠంగా రూ. 50 ధర పలుకుతుండడంతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో టమోటా సాగు చేసేందుకు ముందుకు రాలేకపోతున్నామని రైతులు అంటున్నారు. ధర కోసం దూరప్రాంత మార్కెట్లకు తీసుకెళ్లాలంటే రవాణా ఖర్చులు తడిసిమోపెడు అవుతున్నాయని, అలా వెళ్లినా ఒక్కోసారి అక్కడ కూడా ధర పలకక వట్టి చేతులతో తిరిగి వస్తున్నామని వాపోయారు.



విరగ్గాసిన టమోటా

టమోటా సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు పతనమవుతాయో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు. మండలవ్యాప్తంగా యాడికి, రాయలచెరువు, లక్షుంపల్లి, కేశవరాయునిపేట, వెంగన్నపల్లి తదితర గ్రామాల్లో 150 ఎకరాల్లో రైతులు టమోటా పంట సాగుచేశారు. మూడు నెలల క్రితం కిలో ధర రూ. 70 పలికినా నేడు రూ.10 కూడా లేదు. దీంతో రైతులు అప్పుల పాలు కావాల్సి వస్తోంది. దిగుబడి ఆశాజనకంగా ఉన్నా మార్కెట్‌లో ధర లేకపోవడంతో పంటను పొలాల్లోనే వదిలేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మార్కెట్లలో ధరలు పలకడం లేదని సమీప జిల్లాలైన కర్నూలు, కడప జిల్లాల్లోని ప్యాపిలి, ప్రొద్దుటూరులోని మార్కెట్లకు తరలిస్తున్నారు. అక్కడా ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు రైతులు తెలిపారు.

-ఆంధ్రజ్యోతి, యాడికి

పెట్టుబడులు అధికమే



టమోటా పంట సాగుకు ఎకరాకు సుమారు రూ. 30 వేల నుంచి రూ. 50వేల వరకు ఖర్చు చేస్తున్నారు. సేద్యం పను లు, ఎరువులు, మందులకు ఖర్చు ఎక్కువ అవుతోందని, తెగుళ్ల సోకితే ఖర్చు మరింత పెరుగుతుందని రైతులు తెలుపుతున్నారు. పంట కోయడానికి ఒక్కో కూలీకి రూ. 300 వరకు ఇవ్వాల్సి వస్తోందని, ప్రస్తుత ధరలతో కూలీల ఖర్చు కూడా రావడం లేదంటున్నారు. దీంతో పంటను పొలాల్లోనే వదిలేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ధర పతనంతో పంటను తొలగింపు

టమోటా ధరలు పూర్తిగా పడిపోవడంతో దైవాలమడుగు, రాయలచెరువు తదితర గ్రామాల్లోని రైతులు పంటను తొలగిస్తున్నారు. పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేకపోవడంతోనే పంటను తొలగిస్తున్నట్లు రైతులు తెలిపారు. ఎకరాకు రూ. 30వేల నుంచి రూ. 50వేల వరకు పెట్టుబ డులు పెట్టామని, దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ ధరల పతనంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని తెలిపారు.

దైవాలమడుగులో పంటను తొలగిస్తున్న రైతు

1.5ఎకరాల్లో సాగుచేసి నష్టపోయా..



నేను ఒకటిన్నర ఎకరాలో టమోటా సాగుచేశా. రూ. 60 వేలకు పైగా పెట్టుబడి పెట్టా. దిగుబడి బాగా వచ్చింది. ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరలు రైతుల నుంచి కొనేప్పుడు ఉండడం లేదు. ప్రస్తుత తరుణంలో టమోటా సాగు చేసిన రైతులు నష్టాలు చవిచూస్తున్నారు.

-సుధీర్‌రెడ్డి, టమోటా రైతు, దైవాలమడుగు

పంటను తొలగించాల్సి వచ్చింది ..



మూడెకరాల్లో టమోటా సాగు చేశా. దిగుబడి ఆశాజనకంగా వచ్చింది. ధరలు మాత్రం పూర్తిగా నిరాశపరుస్తున్నాయి. టమోటా సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదు. పంటసాగుకు రూ. లక్షకు పైగా పెట్టుబడి పెట్టా. పెట్టుబడి అంతా నష్టపోవాల్సి వచ్చింది. దీంతో పంటను పూర్తిగా తొలగించేశా. టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

- మహేశ్వరరెడ్డి, టమోటా రైతు, దైవాలమడుగు

బాక్స్ రూ.80తో ఇచ్చేశా..



టమోటా ధరలు పూర్తిగా పతనమయ్యాయి. రైతులకు పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదు. దీంతో పంట పొలం లోనే వదిలేసా. 25కిలోల బాక్స్‌ను రూ. 80తో ఇచ్చేశా. బహిరంగ మార్కెట్‌లో కిలో టమోటా రూ.10 పలుకుతున్నా రైతుల వద్ద నుంచి రూ.5కు కూడా కొనడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో టమోటా రైతులకు గడ్డు పరిస్థితి ఎదురవుతోంది.

- శేఖర్, టమోటా రైతు, రాయలచెరువు

డాకు మహరాజ్ రాలేదు..!

తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్ రద్దు



మీడియా సమావేశం నిర్వహిస్తున్న సమయంలో కిందకు పడిపోతున్న బాలకృష్ణ కటౌట్

అనంతపురం/అర్బన్ జనవరి 9(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఘటన నేపథ్యంలో అనంతపురంలో గురువారం జరగాల్సిన 'డాకు మహరాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దైంది. దీంతో బాలయ్య అభిమానులు నిరాశ చెందారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహరాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. హీరో బాలకృష్ణ సహా చిత్ర యూనిట్ సభ్యులు, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నింది. అధికారికంగా షెడ్యూల్ కూడా ఖరారైంది. వీఐపీ, ఎంఐపీ, జనరల్ ఎంట్రీ పాస్‌లను అభిమానులు, ప్రజలకు జారీ చేశారు. అనూహ్యంగా తిరుపతిలో విషాద ఘటన చోటు చేసుకుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులకు చిత్ర యూనిట్ నుంచి సమాచారం అందింది.

కూలిన భారీ కటౌట్

ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించే ప్రాంతంలో ఏర్పాటు చేసిన బాలకృష్ణ భారీ కటౌట్ గురువారం వీచిన గాలులకు కూలిపోయింది. శ్రీనగర్ కాలనీ అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో వేదికను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈవెంట్ రద్దు గురించి బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులతో అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మీడియాతో తెలియజేస్తున్న సమయంలో, అక్కడికి సమీపంలో ఉన్న భారీ కటౌట్ గాలికి ఊగింది. దీంతో ప్రమాదం జరుగుతుందని భావించి అక్కడున్న ద్విచక్ర వాహనాలను పక్కకు తీశారు. ఆ తర్వాత కాసేపటికే కటౌట్ కింద పడిపోయింది. అందరూ అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి హానీ జరగలేదు.

నేడు కలెక్టరేట్ వద్ద సీపీఐ ధర్నా

అనంతపురం విద్య, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పేదలకు ఇళ్ల స్థలాలు, ఇతర అంశాలపై సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ గురువారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ధర్నా ఉంటుందని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని ఆయన తెలిపారు. గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలు, నగరాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్నామని ఆయన వివరించారు. సీపీఐ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

థ్యాంక్యూ బాబూ..!



సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వడ్డెర్ల సంఘం నాయకులు సంబరాలు చేసుకున్నారు. నగరంలోని వడ్డెర్ల సంఘం కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచెపు వెంకటేష్, టీడీపీ నాయకులు సిమెంట్ పోలన్న తదితరులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 11న వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేయడం శుభపరిణామమని వారు అన్నారు. వడ్డెరలు వేడుకలలో పాల్గొని వడ్డే ఓబన్న జయంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రండి.. ప్రమోషన్లు ఇస్తాం: డీఈఓ

అనంతపురం విద్య, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్, నగరపాలిక పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులకు ఉద్యోగోన్నతి కల్పిస్తామని డీఈఓ ప్రసాద్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, పాఠశాల సహాయక (తెలుగు, హిందీ, ఉర్దూ) పోస్టులకు ప్రమోషన్లు ఉంటాయని తెలిపారు. 2017 అక్టోబరు 10వతేదీ ముందు, ఆ తర్వాత ఉన్న ఖాళీల వివరాలను, టీచర్ల సీనియారిటీ జాబితాను డీఈఓ బ్లాగ్‌లో ఉంచామని తెలిపారు. సీనియారిటీ జాబితాలోని టీచర్లు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీస్ రిజిస్టర్లతో శుక్రవారం ఉదయం 11 గంటలకు డీఈఓ కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు.

సాయంత్రం సమావేశం

జిల్లాలోని డీవైఈఓలు, ఎంఈఓలు, సమగ్రశిక్ష ప్రాజెక్టు సెక్టోరియల్ అధికారులకు, ప్రతిపాదిక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహిస్తామని డీఈఓ ప్రసాద్‌బాబు తెలిపారు. అనంతపురం పంగల్ రోడ్డులోని ఆర్డీటీ ఆడిటోరియంలో సాయంతం 4.30 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు, బోధనా సిబ్బంది పునర్విభజన తదితర అంశాలపై చర్చ ఉంటుందని తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన

సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ



సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ చంద్రశేఖర్

అనంతపురం న్యూటౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి) సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓగా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు డీఎఫ్ఓగా ఉన్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురానికి వచ్చారు. ఒక్క రోజు వచ్చి, మరుసటి రోజే సెలవులో వెళ్లిపోయారు. తిరిగి రెండు రోజుల క్రితం జిల్లాకు వచ్చిన ఆయన, సీఎఫ్ యశోదాబాయిని గురువారం కలిసి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు.

విజిలెన్స్ సీఐ సద్గురు..

విజిలెన్స్ సీఐ సద్గురు గురువారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురం వచ్చారు. వివిజిలెన్స్ ఎస్పీ వైబీపీటీఏ ప్రసాద్‌ను కలిసి బాధ్యతలు చేపట్టారు.

శిశువు అనుమానాస్పద మృతి

వ్యాక్సిన్ వికటించిందని తల్లిదండ్రుల ఆరోపణ



శిశువు మృతదేహాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

డి.హీరేహాళ్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుడ్లూరు గ్రామంలో మూడు నెలల శిశువు గురువారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. గ్రామానికి చెందిన రేణుక, భాస్కర్ దంపతులకు మూడు నెలల క్రితం కూతురు పుట్టింది. ఆరు వారాల తరువాత ఒక డోస్ వ్యాక్సిన్ వేశారు. రెండో డోసు కుడ్లూరు అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఉదయం ఇచ్చారు. పాప సాయంత్రం వరకూ బాగానే ఉంది. ఆ తరువాత ఆగకుండా ఏడవడం ప్రారంభించింది. పాప శరీరంలో అనూహ్యంగా మార్పులు వచ్చాయి. చెమటలు పట్టి జ్వరం వచ్చింది. శరీరంపై దద్దుర్లు వచ్చాయి. చికిత్స కోసం వెంటనే గుడిసెలపల్లిలో ఓ ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. కాసేపటికే పాప మృతి చెందింది. సమాచారం అందుకున్న డాక్టర్ జశ్వంత్ కుడ్లూరుకు వెళ్లి శిశువు మృతదేహాన్ని పరిశీలించారు. వ్యాక్సిన్ వికటించి తమ పాప మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆయనకు ఫిర్యాదు చేశారు. సమగ్రంగా విచారించి, వ్యాక్సిన్ వికటించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన బాధితులకు హామీ ఇచ్చారు.

పొలాలలో గుర్తుతెలియని మృతదేహం

గుంతకల్లు టౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): కసాపురం-నంచర్ల గ్రామానికి వెళ్లే దారి పక్కన ఓ పొలంలో 35 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని కసాపురం పోలీసులు గురువారం తెలిపారు. కసాపురం గ్రామానికి చెందిన సోమిరెడ్డి పొలంలో కుళ్లిపోయి, గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాన్ని గుర్తించామని వారు తెలిపారు. మృతి చెంది నెల రోజులై ఉంటుందని, మృతుడు నలుపు, తెలుపు చుక్కల చొక్కా ధరించాడని తెలిపారు. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దొరికారు.. దొంగలు

గుంతకల్లు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మోదీనాబాద్‌కు చెందిన అనంతరత్నమ్మ అనే వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును తెంచుకుని పారిపోతున్న ఇద్దరిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివేకానంద నగర్ రైల్వే క్వార్టర్స్ వద్ద కాలినడకన వెళుతున్న వృద్ధురాలిని నంబరులేని బైక్ మీద వచ్చిన ఇద్దరు అటకాయించారు. ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును తెంచుకుని పారిపోయారు. వృద్ధురాలు కేకలు వేయడంతో అప్రమత్తమైన ఇద్దరు రైల్వే ఉద్యోగులు బైక్‌ను వెంబడించి వారిని పట్టుకున్నారు. దేహశుద్ధిచేసి కసాపురం పోలీసులకు అప్పగించారు.

మెరుగు పెడతానని.. నామం పెట్టాడు..!

యాడికి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): బంగారానికి మెరుగు పెడతామని నమ్మించి.. నారాయణమ్మ అనే వృద్ధురాలి వద్ద రెండు తులాల బంగారు గొలుసును కాజేశారు. చందన గ్రామంలో గురువారం ఈ ఘటన జరిగింది. ఇంటి వద్ద ఆరుబయట కూర్చున్న వృద్ధురాలి వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి, బంగారానికి మెరుగుపెడతానని, వ్యర్థాలన్నీ తొలగిస్తానని నమ్మించాడు. దీంతో నారాయణమ్మ తన మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును అతనికి ఇచ్చింది. మెరుగు పెట్టే పేరిట ఆమెను ఏమార్చి.. నకిలీ చైను ఇచ్చాడు. గంటపాటు తాకవద్దని చెప్పి.. ఉడాయించాడు. గంట తర్వాత చూసుకున్న నారాయణమ్మ మోసపోయినట్లు గ్రహించి లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వ్యక్తి ఆత్మహత్య

ఉరవకొండ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరులోని పామిడి రోడ్డులో శ్రీకాంత్(26) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాగులపాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్, ఓ మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేస్తారనే భయంతో తన అక్క ఊరైన వజ్రకరూరుకు వెళ్లి.. పామిడి రహదారిలో ఉరివేసుకున్నాడు. బంధువులు గమనించి, ఉరవకొండ ప్రభుత్వసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీకాంత్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మహిళ అదృశ్యం

అనంతపురం క్రైం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న రాగిరి ధరణి అదృశ్యమయ్యారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంటకు చెందిన ఆమె ఈ నెల 8వతేదీ మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదు. దీంతో ఆమె తల్లి నాగవేణి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చీనీ టన్ను రూ.24వేలు

అనంతపురం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో గురువారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.24 వేలు పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. కనిష్ఠంగా రూ.5వేలు, సరాసరి రూ.16వేలతో అమ్ముడుపోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 33 టన్నుల చీనీ కాయలు వచ్చాయన్నారు.

తగ్గిన పప్పుశనగ ధర

పక్షం రోజుల్లో మార్కెట్‌కు కొత్త సరుకు..

రేటు మరింత తగ్గే అవకాశం



గోడౌన్‌లో నిల్వ ఉన్న పప్పుశనగ

గుంతకల్లు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): విదేశీ దిగుమతులతో పప్పుశనగ ధర బాగా తగ్గింది. మరో రెండు వారాల్లో కొత్త పంట వస్తున్న తరుణంలో ఆ రేటు మరింత తగ్గనుంది. గత సంవత్సరం సెప్టెంబరులో క్వింటా ధర గరిష్ఠంగా రూ.7,600 పలికింది. కేంద్ర ప్రభుత్వం టాంజానియా నుంచి పప్పుశనగను దిగుమతి చేసింది. దీంతో అంతదాకా పెరుగుతూ వచ్చిన పప్పుశనగ ధర.. అప్పటి నుంచి తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం క్వింటా ధర రూ. 6,400 ఉన్నా ఆ రేటుతో కొనేవారు కరువయ్యారు. మరో పక్షం రోజుల్లో రబీ పంట చేతికి రానుంది. ఈ తరుణంలో పప్పుశనగ ధర మరింత తగ్గనున్నాయి. ప్రస్తుతమున్న రేటు కంటే రూ. 700 తక్కువకు పప్పుశనగ ధరలు తగ్గే పరిస్థితులు ఉన్నాయి. సంక్రాంతి పండుగ తర్వాత పప్పుశనగ పంటకోతలు చేపట్టడానికి రైతులు ఎదురుచూస్తున్నారు.

పండగ తర్వాత కోతలు

ఈ సంవత్సరం వర్షాలు తగినంతగా రావడం, తుఫానులు భయపెట్టినా.. పప్పుశనగ పైర్లు అనుకున్నంతగా దెబ్బతినలేదు. గత నెల నుంచి చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో పప్పుశనగ ఫలసాయంపై రైతులు ఆశలు పెట్టుకుని ఉన్నారు. ఎకరాకు ఆరు నుంచి ఎనిమిది క్వింటాళ్ల దిగుబడులు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత పప్పుశనగ కోతలు చేపట్టడానికి గుంతకల్లు, ఉరవకొండ, పామిడి, వజ్రకరూరు, విడపనకల్లు తదితర మండలాల రైతులు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం కంది పంట కోతలు జరుగుతున్నందున... పప్పుశనగ రైతులు పండుగ తర్వాత కోతలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. ఈ నెల 20వ తేదీకల్లా పప్పుశనగ కోతలు ముమ్మరం కానున్నాయి.

ఆగస్టు దాకా ధర కష్టమే

గత ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో క్వింటా రూ. 7,600 దాకా పెరిగింది. ధర మరింత పెరిగి రూ. 8,000 చేరుతుందని భావించిన రైతులు, వ్యాపారులు గిడ్డంగుల నుంచి పప్పుశనగ సరుకును తీయకుండా



కోతలకు సిద్ధమవుతున్న పప్పుశనగ కమతం



అలాగే ఉంచారు. ధర విపరీతంగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం టాంజానియా, ఆస్ట్రేలియా దేశాల నుంచి పప్పుశనగ దిగుమతులు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా రేట్లు పతనమయ్యాయి. గత సెప్టెంబరు నుంచి రేటు పడిపోతూ వచ్చింది. రబీ పంటకాలం సమీపిస్తుండటంతో ఇక ధర పెరగదనే నిర్ణయానికి వచ్చి డిసెంబరులో రూ. 7,000, రూ. 6,800 ధరతోనే తక్కువ లాభాలకు అమ్మేశారు. ప్రస్తుతం క్వింటాలు ధర రూ.6,400 ఉండగా, ధర మరింత తగ్గిపోతుందని భావించిన వ్యాపారులు పాత సరుకును కొనడం నిలిపివేశారు. ఈ కారణంగా కిందటి సంవత్సరానికి సంబంధించిన దిగుబడులు గోడౌన్లలో అలాగే నిలిచిపోయాయి. గత ఫిబ్రవరిలో గోడౌన్లకు తరలిన ఫలసాయాలలో దాదాపు 10 శాతం ప్రస్తుతం గిడ్డంగుల్లో అలాగే ఉండిపోయింది. రబీ పంటకోతలు పూర్తయితే ఫిబ్రవరిలో క్వింటా ధర రూ. 5,700కు తగ్గే అవకాశాలున్నాయి. కాగా గత సంవత్సరం ఇదే సమయానికి పప్పుశనగ ధర రూ. 6,000 ఉండగా ఈ సంవత్సరం రూ. 6,400 ఉంది. కాగా, ఈ ఆగస్టుకల్లా పప్పుశనగ ధర రూ.9,000 నుంచి రూ. 10,000 వేలకు చేరుతుందని రైతులు భావిస్తున్నారు.

న్యూస్ బాక్స్

టీడీపీ సభ్యత్వ నమోదుకు విరాళం



ఎమ్మెల్యేకి విరాళం అందజేస్తున్న నంబూరి రంగనాయకులు

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వాల నమోదు కోసం 26వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకుడు నంబూరి రంగనాయకులు రూ. 50వేలు విరాళం అందించారు. టీడీపీ అర్బన్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కు ఆయన విరాళం అందజేశారు. ఎమ్మెల్యే అయన్ను అభినందించారు. సభ్యత్వ నమోదుకు మరికొన్ని రోజులే గడువు ఉందని, తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. నాయకులు బుగ్గయ్య చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, మనోహర్ నాయుడు, ఆదిశేషు, శ్రీనివాస్ చౌదరి, చరిత పాల్గొన్నారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న చరిత



ఎమ్మెల్యే నుంచి శాశ్వత సభ్యత్వం తీసుకుంటున్న చరిత

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): అర్బన్ పరిధిలోని 45వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకురాలు చరిత రూ. లక్ష చెల్లించి, పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. టీడీపీ అర్బన్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ చేతుల మీదుగా ఆమె పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా చరితను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నాయకులు బుగ్గయ్య చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, గంగారామ్, సరిపూటి రమణ, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు గోకులం షెడ్ల ప్రారంభోత్సవం

అనంతపురం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మండలంలో నిర్మించిన గోకులం షెడ్ల ప్రారంభోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దివాకర్ తెలిపారు. మండలంలోని ఆకుతోటపల్లి, కందుకూరు, పూలకుంట, మన్నిల గ్రామాల్లో పది షెడ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు ప్రజావేదిక

రామగిరి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సామాజిక తనిఖీకి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం ఒంట గంటకు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీఓ సూర్యనారాయణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉపాధి హామీపథకం కూలీలు, మొక్కలు నాటిన రైతులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

కౌలురైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాము

గార్లదిన్నె, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఏపీ కౌలురైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొప్పలకొండ గ్రామానికి చెందిన రామును నియమించారు. అనంతపురం నగరంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నగిరి కాటమయ్య, చిరుతల మల్లికార్జున, సీపీఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, చెన్నప్పయాదవ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శిగా ఉన్న రామును ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు.

ప్రీమియం లిక్కర్ స్టోర్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ప్రీమియం లిక్కర్ స్టోర్ ఏర్పాటుకు దరఖాస్తు గడువును మరో సారి పొడిగించారు. తొలుత గతేడాది డిసెంబరు నెలాఖరుదాకా గడువు ఉండేది. ఆ సమయంలో ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాకపోవడంతో ఈ నెల 7వ తేదీ దాకా గడువు పొడిగించినా దరఖాస్తులు రాలేదు. ఈ నేపథ్యంలో రెండో సారి ఈనెల 18వతేదీ సాయంత్రం 5 గంటల దాకా దరఖాస్తు గడువును పెంచుతూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అవకాశాన్ని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి సూచించారు.

'సైబర్ మోసాలకు చెక్ పెట్టాలి'

అనంతపురం సెంట్రల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ ఆర్థిక మోసాల నివారణకు కొత్త టెక్నాలజీని రూపొందించాల్సిన అవసరముందని ఎస్‌బీఐ జేఎన్టీయూ బ్రాంచ్ మేనేజర్ హిమాన్షు పేర్కొన్నారు. జేఎన్టీయూ ఎంబీఏ విభాగంలో గురువారం సైబర్ ఆర్థిక మోసాల నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్ర మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సదస్సుకు హిమాన్షు ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రావణ్‌కుమార్, లక్ష్మణ్ణ, బసవయ్య, జయరామిరెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదవండి : డీఈఓ

అనంతపురం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి, మంచి మార్కులు సాధించాలని డీఈఓ ప్రసాద్‌బాబు సూచించారు. మండలంలోని చియ్యేడు జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక అమలును పరిశీలించారు. మంచి మార్కులు సాధించిన వారికి మంచి బహుమతి ఇస్తానని విద్యార్థులను ప్రోత్స హించారు. ఇదే సందర్భంలో పాఠశాలలో సొంత ఖర్చుతో వినాయకుడి గుడి నిర్మించిన ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విమానప్రయాణం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు నాగేంద్రను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న డీఈఓ ప్రసాద్‌బాబు

ముందస్తు సంక్రాంతి శోభ..!

స్కూళ్లలో ముగ్గులు, భోగి మంటల సందడి



మాంటిస్సోరి స్కూల్‌లో..



ఎస్ఆర్‌కే స్కూల్‌లో...



నవభారత్ స్కూల్‌లో...

అనంతపురం విద్య/రూరల్/అర్బన్/కల్చరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు విద్యాసంస్థల్లో సంక్రాంతి పండుగ శోభ ఉట్టిపడింది. రంగవల్లులు, భోగి మంటలు, రేగి పళ్లు, నృత్యాలు, చిన్నారుల కేరింతలతో ఇలా ముందుగానే సంక్రాతి పండుగ వచ్చింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు స్కూళ్లలో గురువారం వేడుకలను ఘనంగా చేశారు. పాఠశాల లోగిళ్లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేసి... విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వాటి చుట్టూ తిరుగుతూ....సందడి చేశారు. చిన్నారులపై టీచర్లు రేగిపళ్లు పోస్తూ ఆశీర్వదించారు. చిన్నారులు ముగ్గుల మధ్య సంప్రదాయ దుస్తుల్లో ఆటలాడు తూ...పాటలు పాడుతూ సందడి చేశారు. గుత్తిరోడ్డు, సంగమేష్ సర్కిల్‌లో ఉన్న మాంటిస్సోరి విద్యాసంస్థలు, కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య స్కూల్, వికాస్ నగర్‌లోని రామకృష్ణ విద్యామందిర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని ఆలమూరు రోడ్డులోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా సాగాయి. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిశోర్ సంప్రదాయ దుస్తులతో హాజరై పోటీలను ప్రారంభించారు.నగరంలోని భాష్యం స్కూల్ రెండో బ్రాంచ్‌లో, ఆజాద్‌నగర్‌లోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



భాష్యం స్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ స్వరూప



కోర్టు కోర్డు శ్రీచైతన్య స్కూల్‌లో...



పీవీకేకేలో భోగిమంటలు వేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర, పల్లె కిశోర్



మినర్వా స్కూల్‌లో...

ఆర్ఐఓ తనిఖీలు

అనంతపురం విద్య, జనవరి9 (ఆంధ్రజ్యోతి): నగరంతోపాటు నగర శివారులోని రెండు జూనియర్ కళాశాలల్లో గురువారం తనిఖీ చేసినట్లు ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ తెలిపారు. నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల, సోములదొడ్డి వద్ద ఉన్న నారాయణ జూనియర్ కళాశాల తనిఖీ చేశానన్నారు. హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసినట్లు ఆయన స్పష్టంచేశారు. మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశానని, విద్యార్థుల నుంచి ఎలాంటి వ్యతిరేక అభిప్రాయం వ్యక్తం కాలేదని తెలిపారు. ఈ నెల 11 నుంచి 19వ తేదీ వరకు అన్ని జూనియర్ కళాశాలలకు సంక్రాంతి సెలవులని తెలిపారు. సెలవుల్లో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని ఆయన పేర్కొన్నారు.

సర్వేలు వేగవంతం చేయాలి

● జడ్పీ సీఈఓ

చెన్నేకొత్తపల్లి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలో చేపడుతున్న పలు సర్వేలను మరింత వేగవంతం చేయాలని జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్యతో కలిసి గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలో నిర్వహిస్తున్న మిస్సింగ్ సీనియర్ సిటిజన్స్, హౌస్ ఓల్డ్స్, పీపీసీఎస్, ఎంఎస్ఎంఈ తదితర సర్వేల గురించి ఎంపీ డీఓ శివశంకరప్పను ఆరాతీశారు. ఉపాధి హా మీ కింద మండలంలో చేపట్టిన సీసీరోడ్ల ని ర్మా ణం దాదాపు 80శాతం పూర్తయినట్లు అధికా రు లు తెలిపారు. ఈఓఆర్డీ అశోక్ నాయక్, ఏపీఓ గోవిందరాజునాయక్ అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

శింగనమల, జనవరి 9(ఆంధ్రజ్యోతి): వీఆర్ఏలు సమస్యలను పరి ష్కారం చేయాలని వీఆర్ఏల జిల్లా అధ్యక్షుడు ఓబిలేసు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల వీఆర్ఏల సమావేశం నిర్వహించి, సమస్యల పోస్టర్లను విడుదల చేశారు.

రోడ్ల సమస్యలు లేకుండా చేస్తాం

● ఎమ్మెల్యే పరిటాల సునీత



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రామగిరి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆమె గురువారం టీడీపీ ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలిసి మండలంలోని ముత్యాలంపల్లి నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు.. నాలుగున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులను రూ.75లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులు చేప ట్టారు. పనులు దాదాపు పూర్తయిన నేపథ్యంలో వారు రోడ్డును పరిశీ లించారు. ముత్యాలంపల్లిలో గ్రామస్థుల కోరిక మేరకు పరిటాల రవీంద్ర నిర్మించిన కమ్యూనిటీ భవనానికి మరమ్మతులు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎగువపల్లి నుంచి పీఆర్ కొట్టాల వరకు దాదాపు రూ.2.70 కోట్లతో త్వరలో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. పేరూరు ప్రాజెక్టు దిగువభాగంలో ఉన్న చెరువును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ట్యాంక్ బండ్ తరహాలో విగ్రహాలను ఏర్పాటు చేయాలని, పార్కు తరహాలో అబివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట టీడీపీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణచౌదరి, రామ్మూర్తినాయుడు, పరంధామయాదవ్, చంద్రాయుడు, సుధాకర్, లక్ష్మీనారాయణరెడ్డి, దుర్గార్లపల్లి వెంకటేశ్, బడిగ నాగభూషణ, మాదాపురం శంకర్, కోడి రామ్మూర్తి, బడగొర్ల నాగరాజు, చెన్నయ్య పాల్గొన్నారు.

నేడు కనగానపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

కనగానపల్లి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత శుక్రవారం పర్యటించనున్నట్లు టీడీపీమండల కన్వీనర్ యాతపోతలయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ముత్తవకుంట్ల గ్రామంలో గోకులషెడ్లు ప్రారంభిస్తారని, అనంతరం కనగానపల్లిలో తిరుమలరాయుడు దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొంటారన్నారు.

రస్తా విడిపించాలని రైతుల వినతి

గార్లదిన్నె, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ నగర్ ప్రహరీకి ఆనుకుని పంట పొలాలకు వెళ్లేందుకు అవసరమైన రస్తాను విడిపించి ఆదుకోవాలని పలువురు రైతులు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కోరారు. గురువారం గార్లదిన్నెలో జంబులదిన్నె, లోలూరు, రఘునాథపురం తదితర గ్రామాల రైతులు ఎమ్మెల్యేని కలిసి విన్నవించారు.

తిరుపతి ఘటన చాలా బాధాకరం

● ఎమ్మెల్యే దగ్గుపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శ్రీనగర్ కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గురువారం డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ నిర్వహణ ఆవరణంలో బాలకృష్ణ అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్‌మొద్దీన్, ఎన్‌బీకే హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు జగన్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతపురం నగరంలో డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ నిర్వహణ కోసం భారీగా ఏర్పాట్లు జరిగాయని, అయితే తిరుపతి ఘటన నేపథ్యంలో ఈవెంట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. సినిమా రిలీజ్ తర్వాత మరో కార్యక్రమం నిర్వహణపై త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటిస్తుందన్నారు. అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. బాలకృష్ణ అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్‌మొద్దీన్ మాట్లాడుతూ... ఈవెంట్ కోసం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకు ఈవెంట్‌ను రద్దు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, టీడీపీ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, బుగ్గయ్యచౌదరి, సరిపూటి రమణ, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా.. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పిలుపు మేరకు పార్టీ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాదాగాంధీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంబేడ్కర్‌ను హేళనగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రి వర్గం నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానం చేసిన ప్రతులను అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉంచారు.

● శింగనమల: అంబేడ్కర్‌పై వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చెర్మన్ రాంచరణ్‌యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, పాల్గొన్న ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి శేఖర్‌బాబు

గార్లదిన్నె, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గార్లదిన్నెలోని రైతు సేవా కేంద్రంలో చీనీ ప్రొసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై గురువారం ఉద్యానవన రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏపీ ఫుడ్ సొసైటీ అధికారి శేఖర్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరై రైతులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మండలం మర్తాడు గ్రామంలో స్థానిక రైతులకు ఇచ్చిన మేరకు మండలంలో చీనీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన నిధులు రూ. 3. 5 కోట్లు సిద్ధంగా ఉన్నాయని ఏపీ ఫుడ్ సొసైటీ అధికారి శేఖర్‌బాబు తెలిపారు. స్థలాన్ని కేటాయిస్తే త్వరలోనే యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హార్టికల్చర్ ఏడీ నరసింహారావు, జిల్లా వ్యవ సాయాధికారి ఉమాశంకరమ్మ, హెచ్‌ఓ రత్నాకుమార్, ఎంపీడీఓ యోగా నందరెడ్డి, మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, డీసీ చైర్మన్ శేఖర్, పసుపుల శ్రీరామ్‌రెడ్డి, గేటుక్రిష్టారెడ్డి, గుర్రం ఆదినారాయణ, పాండు, గుత్తా బాలకృష్ణ, వెంకట్రామిరెడ్డి, జయరాం, ఈశ్వరయ్య, చల్లా నాగరాజు, సుంకన్న, వడ్ల రాము, బాబయ్య, గుత్తా హరి, విశ్వనాథ్, ఓబిరెడ్డి, రామకృష్ణ, సామాల మధు, రాయుడు, అంజి, వెంకట్రాముడు, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ఫుట్‌బాల్ విజేత నర్మదా వ్యాలీ

● రన్నరప్‌గా బెంగళూరు, అనంతకు తృతీయస్థానం



అనంత జట్టును అభినందిస్తున్న మాంచో ఫెర్రర్

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్పైర్ బాలికల ఫుట్‌బాల్ పోటీల విజేతగా నర్మదా వ్యాలీ మధ్యప్రదేశ్ జట్టు నిలవగా, రన్నరప్‌గా బెంగళూరు, తృతీయ స్థానంలో అనంతపురం జట్టు నిలిచాయి. ఆర్డీటీ స్టేడియంలో ఆర్డీటీ, లాలిగా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగో ఇన్‌స్పైర్ అండర్-17 జాతీయ స్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్ పోరులో నర్మదావ్యాలీ మధ్యప్రదేశ్, బెంగళూరు జట్లు తలపడగా, అత్యుత్తమ ప్రదర్శనతో నర్మదా వ్యాలీ జట్టు బెంగళూరు జట్టుపై మూడు గోల్స్ తేడాతో విజయం సాధించింది. విజేతగా నర్మదావ్యాలీ, ద్వితీయ స్థానంలో బెంగళూరు జట్లు నిలిచాయి. తృతీయ స్థానం కోసం జరిగిన అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ ప్లస్ అకాడమీ చెన్నై మధ్య పోరులో నాలుగు గోల్స్ తేడాతో అనంతపురం జట్టు గెలిచింది. విజేతలకు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఇండియా ఫుట్‌బాల్ మహిళా జట్టు మాజీ క్రీడాకారిణి అమూల్య కమల్, యూనియన్ బ్యాంకు రీజనల్ మేనే జర్ జితేంద్రకుమార్ మిశ్రా బహుమతులు ప్రదానం చేశారు. ఇన్‌స్పైర్ కప్‌తో గ్రాస్‌రూట్ లెవెల్‌లో 2700మంది క్రీడాకారులు పాల్గొన్నారని మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు. మొదటి పోటీల్లో ఐదు జట్లు, రెండో దశలో ఏడు, మూడో దశలో ఎనిమిది, నాలుగోదశలో 12జట్లు పాల్గొనడం బాలికలకు ఫుట్‌బాల్ క్రీడ పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, ఫుట్‌బాల్ అకాడమీ కోఆర్డినేటర్ దాదాఖలందర్, యూనియన్ బ్యాంకు సీనియర్ అధికారులు యదుభూషణ్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు జాతీయ స్థాయి ఆటశాల సదస్సు

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి క్రీడానిపుణులు, ఆయా క్రీడల దిగ్గజాలతో శుక్ర, శనివారాలలో రెండు రోజుల పాటు ఆటశాల పేరుతో అనంత క్రీడాగ్రామంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ తెలిపారు. ఆర్డీటీ, అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ, జనరలిటాట్ వాలెన్షియానాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడం, క్రీడల పట్ల పిల్లలకు ఆసక్తి పెంచడం తదితర అంశాలపై చర్చిస్తార సాయికృష్ణ తెలిపారు.

19న జిల్లా స్థాయి పారా అథ్లెటిక్ పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన జిల్లాస్థాయి పారా అథ్లెటిక్ చాంపియన్‌షిప్-2025 పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసులు తెలిపారు. జిల్లా స్థాయి పారా అథ్లెటిక్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో విడుదల చేశారు. పోటీలను ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 30వ తేదీన గుంటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వివరాలకు 9390388169, 8074106154, 9985856385, 8639063611 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సంక్రాంతి తరువాత కూల్చివేతేనా..?

● నగరంలో ఫోర్‌లేన్ రోడ్డుపై సందిగ్ధం

● సప్తగిరి సర్కిల్ మసీదు కాంప్లెక్స్ తొలగింపుపై రాని స్పష్టత



సప్తగిరి సర్కిల్‌లో లలితకళాపరిషత్ పక్కనున్న మసీదు కాంప్లెక్స్

అనంతపురం క్రైం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని నాలుగురోడ్ల రహదారి దాదాపు పూర్తయింది. కానీ కీలకమైన కూడలి విషయంలో ముక్తాయింపు పలకడంలో సందిగ్ధం నెలకొంది. దాదాపు నాలుగేళ్ల క్రితం నగరంలోని పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు 9.2 కిలోమీటర్ల మేర ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి టెండరు పిలిచారు. రూ.275 కోట్ల నిధులతో రహదారి పూర్తయింది. తాజాగా లైట్లు వేశారు. కానీ ఈ రహదారి నిర్మాణం విషయంలో ఎన్నో ఆరోపణలు, విమర్శలు వ్యక్తమయ్యాయి. రోడ్డు విస్తరణకు సంబంధించి సుభాష్‌రోడ్డులో 85 నుంచి 95 అడుగులకే కుంచించుకుపోయిందనే విమర్శలొచ్చాయి. సర్వే విభాగం అధికారులు ఆ రోడ్డులోని భవనాలను తొలగించేవిధంగా మార్కింగ్ వేసినప్పటికీ చివరకు ఆ స్థాయిలో విస్తరించలేకపోయారు. ఇదిలా ఉండ గా ఆ రోడ్డు వంకరటింకరగా ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. టవర్‌క్లాక్ సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడం రహదారికి మచ్చగా మిగిలిపోయింది. అత్యంత ప్రధానమైన సప్తగిరి సర్కిల్ విస్తరణకు నోచుకోకపోవడమూ ప్రధాన సమస్యగా మారింది. ఆ ప్రాంతంలో పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నా భవనాల తొలగింపు విషయంలో సందిగ్ధం నెలకొంది. ఈ నెల సంక్రాంతి పండుగ అనంతరం వాటిని తొలగిస్తారనే ప్రచారం జరుగుతోంది. మరి ఎంతమాత్రం సఫలీకృతులవుతారో వేచిచూడాల్సిందే.

సప్తగిరి సర్కిల్ రూపు మారేనా..?


నగరంలోని నడిబొడ్డున ఉన్న సప్తగిరి సర్కిల్ నిత్యం రద్దీగా ఉంటుంది. వాహనాల రాకపోకలతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతూ వస్తోంది. ఫోర్‌లేన్ రోడ్డు పూర్తయినా ఈ చౌరస్తా విస్తరణ చేయకపోవడం సమస్యగా మారింది. అక్కడ రోడ్డు 30 నుంచి 50 అడుగుల వరకే కనిపిస్తోంది. విస్తరణలో భాగంగా సర్కిల్ పరిధిలో భవనాలు తొల గించేందుకు గత ఏడాదిలో ఆర్అండ్‌బీ నేషనల్ హైవే అధికారులు దాదాపు రూ.90 కోట్లకు ప్రతిపాదనలు పంపారు. కేవలం రూ. 24కోట్ల నిధుల మంజూరుకు ఓకే అయినట్లు తెలిసింది. ఈ నిధులతో ఎంతవరకు సర్దుబాటు చేయగలరనేది ప్రశ్నార్థకంగా మారింది.

24 అడుగులకు 12 అడుగులే ఇస్తామంటున్నారు

నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా సుభాష్‌రోడ్డులో ఇప్పటికే రోడ్డు పూర్తయింది. లలితకళాపరిషత్ ముందు భాగాన్ని సైతం ఎప్పుడో తొలగించారు. ఇప్పుడు అక్కడ మసీదు కాంప్లెక్స్ తొలగించాల్సి ఉంది. మరో వైపు నితిన్‌కాంప్లెక్స్, కుడివైపు ఉన్న మరో బిల్డింగ్‌లలో కొంత భాగం తొలగించనున్నారు. మసీదు కాంప్లెక్స్ తొలగిస్తే మిగిలిన భవనాలను తొలగించేందుకు వివాదముండదనే అభిప్రాయంలో అధికారులు ఉన్నారు. గత మూడు నెలలుగా మసీదు కాంప్లెక్స్ తొలగింపు అంశంపై కమిటీ నిర్వాహకులు, మతపెద్దలతో అధికారులు సమావేశమవుతూ వస్తున్నారు. వాస్తవానికి అక్కడ విస్తరణకు 24అడుగులు తీయాల్సి ఉంది. కానీ నిర్వాహకులు, మతపెద్దలు కేవలం 12 అడుగులవరకే కాంప్లెక్స్‌లోని దుకాణాలను తొలగించాలంటున్నారు. ఆర్అండ్‌బీ ఎన్‌హెచ్ అధికారులు మాత్రం 17అడుగులైనా ఇవ్వకపోతే విస్తరణ సాధ్యం కాదని చెబుతున్నారు. అటు మధ్యవర్తులుగా ఉన్న రెవెన్యూ అధికారులు 15అడుగులు వదలాలని కోరుతున్నారు. మరో వారం రోజుల్లో ఫైనల్‌గా సమావేశమై స్పష్టత తీసుకోవాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు.

సర్వీస్ రోడ్డులో ఆ ఒక్క బిల్డింగే...

టవర్‌క్లాక్ నుంచి కోర్టు రోడ్డుకు వెళ్లే సర్వీస్ రోడ్డు ఫోర్ లేన్ రోడ్డు ప్రారంభం నుంచి అలాగే ఉంది. గుంతలు, కంకరతోనే ఉండిపోయింది. వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఈ మధ్యనే ఆ రోడ్డులోని భవనాల ముందు భాగం తొలగించారు. ఓ భవనం యజమాని కోర్టుకెళ్లడంతో సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో చెప్పలేని పరిస్థితి.



క్లాక్ టవర్ సమీపంలోని కోర్టు రోడ్డుకు వెళ్లే సర్వీస్ రోడ్డు

THE GOOTY – CO- OPERATIVE TOWN BANK LTD.,

GOOTY. HO. 8-876- ATP MAIN ROAD, GOOTY – 515 401,ANANTAPUR (DIST)

Appendix IV (Rule 8(1) Possession Notice for Immovable Properties

Whereas The Undersigned being the authorized of the Gooty Co-Op Town Bank Ltd., Gooty under the securitization and reconstruction of Financial assets and Enforcement of Security interest Act, 2002 and in exercise of the powers conferred under section 13 (2) and read with rule 3 of the security interest (Enforcement) Rules 2002 issued a Demand Notice Calling upon The Barrowers to repay the loan amount as given below within 60 days from the date of the notice.

Sl. No.	Loan No.	Name of the Borrower	Schedule of Property	Date of Demand Notice 13(2)	Amount Due Charges Extra
1.	HL-3547	Sri A.Lakshmanna S/o A Sunkanna #5/217Talavalakatta Street, Pamidi- 515 77	BOUNDED BY: EAST : House Belongs to Bala krishna WEST : House Belongs to Chitamabari NORTH : Road SOUTH : House belongs to A PampannaSITE AREA East- West :15 fts or 04.57 mts North- South :31 fts or 09.45 mts PLINTH AREA : 51.66 sq yrds or 465 sq fts Sy No.993/A	01-11-2024	01-11-2024 Rs. 9,47,384/- As On 07.01.2025 Charges Extra
2	HL-3445	Sri M SankarPrasad S/o M Sivaiah #1/1655Teachers colony pamidi - 515775	BOUNDED BY: EAST : House belongs to Pedda Malaiah WEST :House Belongs to Shasha vali NORTH : Road SOUTH:Open Place of Govinda Swamy SITE AREA East-West :18 fts or 5.49 mts North- South :12 ½ fts or 3.812 mts PLINTH AREA: 55.916 sq yrds or 1007 sq fts SY NO.880/A	01-11-2024	Rs.5,14,546/- As On 07.01.2025 Charges Extra
3.	HL-3351	Sri D Ganganna S/o S Venkatesh #1/1785-BManjuTalkies Road Pamidi 515 775	BOUNDED BY: EAST : Plot No.16 of House Vadde Sreeramulu WEST : Land Belongs to T Lakshmana Rao NORTH : 20 feet Road SOUTH: House Belongs to T Lakshamana Rao SITE AREA East-West :33 fts or10.065 mts North- South : East side.23 feets or 07.15 mtrs West Side.14 feets or 4.270 mtrs PLINTH AREA: 68 sq yrds or 610.5 sq ftsSY NO.876	01-11-2024	Rs.6,39,881/- As On 07.01.2025 Charges Extra
4.	HL-3528	Sri B.Mallikarjuna S/o B.Kristappa 2.Sri.B.srinivasulu s/o. B.kristappa # 9/243 Amidala veedhi,PAMIDI-515775	BOUNDED BY: EAST : House Belongs to Gude sab WEST: Narayana Swamy kottamNORTH : RASTA SOUTH: Place of Zikriya SITE AREA East-West :16.5 fts or 5.025 mts North- South :33 fts or 10.065 mts PLINTH AREA: 60.5 sq yrds or 544.5 sq fts Sy No.993-A	01-11-2024	Rs.3,54,721/- As On 07.01.2025 Charges Extra
5.	HL-3631	Sri.Jogi Anandam Naveen Kumar S/o Jogi Nagaraju #1-1506Teacher Colony Pamidi-515775	BOUNDED BY: EAST : Sandu Rastha WEST: House of JD Mohan Rao NORTH : House of Katika Meenakshi BaiSOUTH:Road SITE AREA East-West :14 ½ fts or 4.36 mts North- South :21 fts or 6.40 mts PLINTH AREA: 33.83 sq yrds or 305 sq ftsSY NO.877	01-11-2024	Rs.7.42.399/- As On 07.01.2025 Charges Extra
6.	HL-3199	Smt K.C.Lakshmi W/o KC. RaghunathRao #Dno.1/124YEDDULA PALLI ROAD, PAMIDI-515775	BOUNDED BY: EAST : ROAD WEST: PLOT NO.64 &63 NORTH : SHANKAR KADIRAPPA HOUSE SOUTH: PLOT NO.69 &70 SITE AREA East-West :45 fts or 13.725 mts North- South :17 fts or 5.185 mts PLINTH AREA: 85 sq yrds or 765 sq fts SY NO.475/B	01-11-2024	Rs.3,16,833/- As On 07.01.2025 Charges Extra
7.	HL-3291	Sri T Ramanna S/o T Pakkirappa #1/2639-B NehuruNagar Pamidi 515 775	BOUNDED BY: EAST : Plot No.39 WEST:Road NORTH : Plot No.31 Open Place SOUTH:Plot No.32 SITE AREA East-West :52 ½ fts or 16.12 mts North-South :18 fts or 05.490 mts PLINTH AREA: 105 sq yrds or 945 sq fts SY NO.817F,829,838,839,840,844-A,847,834,835,836,837	01-11-2024	Rs.3,22,743/- As On 07.01.2025 Charges Extra
8.	HCL-74	Sri S Venkatesu W/o S Venkata Reddy # Prmesis D No.8/249 SreeRamTalkies RayalaCheruvu Yadiki Mandal	BOUNDED BY: EAST : Plot No.103 House of Chittamma WEST:Plot No.101 Adi Reddy NORTH : Open Place of Ranganath SOUTH: Road SITE AREA East-West : 30 fts or 09.14 mts North- South : 20 fts or 06.09 mts PLINTH AREA: 66.66 sq yrds or 600 sq fts	01-11-2024	Rs.5,42,646/- As On 07.01.2025 Charges Extra
9.	HCL-146	Smt A Savithri W/o. Govinda Rajulu # Prmesis Dno.1/114 Bustand Area Pamidi 515 775	BOUNDED BY: EAST : Plot no 35 WEST:Road NORTH : Plot no 22 SOUTH: Plot no 24 SITE AREA East-West : 54 fts or16.47 mts North- South : 20 fts or 6.100 mts PLINTH AREA: 120.5 sq yrds or 1080 sq fts	01-11-2024	Rs.18,37,549/- As On 07.01.2025 Charges Extra
10	HCL--147	SmtA.Nagaveni W/o A.Venkata Ramana # Prmesis Dno.1/114 Bustand Area Pamidi 515 775	BOUNDED BY: EAST : Plot No-34 WEST:Road NORTH : Plot no 23 SOUTH: Plot no 25 SITE AREA East-West : 54 fts or16.47 mts North- South : 20 fts or 6.100 mts PLINTH AREA: 120.5 sq yrds or 1080 sq fts		Rs.18,31,534/- As On 07.01.2025 Charges Extra
11	HCL-112	SmtSyed Shahina W/o. Shameer Basha # Prmesis Dno.9/508 Rawoof Compound Gooty R.S 515 402	BOUNDED BY: EAST: 12 fts Road WEST:S.no.211-A My own Place NORTH : Open place of Swapna SOUTH: 19/448A, Gani Sab Housed SITE AREA East-West : 43.5 fts or 13.19 mts North- South : 35.5 fts or 10.76 mts PLINTH AREA: 171.5 sq yrds or 1544 sq fts	01-11-2024	Rs.12,04,230/- As On 07.01.2025 Charges Extra
12	HL-3691	Smt 1.M Beebee W/o Mahaboob 2.M Khadar Vali S/o Mahaboob 3.K Krushid Begum D/o Mahaboob 4.M Khaja Bee D/o Mahaboob #8/74 karnam Street, Gooty- 515 401	BOUNDED BY: EAST : House Belongs to Y Naseema WEST : House Belongs to K Mahabunni NORTH : Road SOUTH : House belongs to Masudamma SITE AREA East-West : 11 ½ fts or 03.49 mtrs North- South : 32 fts or 09.71 mtrs PLINTH AREA: 40.88 Sq Yards or 276 Sq MetersSY NO.570/1	01-11-2024	Rs.7,10,509/- As On 07.01.2025 Charges Extra
13	HL-2934	Sri A Ramanjineyulu S/o A Subbaiah #7/1438 Jangala colony Gooty- 515 401 ..	BOUNDED BY: EAST : Open Place Of K Sunkanna WEST : House Of Sree Ramulu NORTH : House Of G Madhavi SOUTH : Road SITE AREA East-West : 14 ½ fts or 4.40 mtrs North- South : 37 fts or 11.38 mtrs PLINTH AREA: 59.61 Sq Yards or 914 Sq FtsSY NO.582/A	01-11-2024	Rs.3,56,256/- As On 07.01.2025 Charges Extra
14	HL-2983	Sri P venkata Ramudu S/o P Govindu #10/6/7 cherlopalli Gooty- 515401 .	BOUNDED BY: EAST : Rastha WEST : House of china Anjineyulu NORTH Rastha SOUTH : Open place of Pothula lallu swamy SITE AREA East-West : North Face 23 ¾ Fts (7.20 Mtrs) or South Face 29 ¾ Fts (9.02 Mtrs) North- South : 25 ½ fts or 7.73 mtrs PLINTH AREA: 75.7 Sq Yards or 682.1 Sq Fts.SY NO.625	01-11-2024	Rs.59,920/- As On 07.01.2025 Charges Extra
15	HL-3621	Sri SYED NISSAR S/O. S JALAL #2/358, KAMATAM STREET GOOTY 515401 .	BOUNDED BY: EAST : House of Nazeer WEST : A Scheduled Property NORTH:Vanka SOUTH: House of Dada Khalandar SITE AREA East-West : 20 fts or6.06 mtrs North- South :38 fts or 11.52 mtrs PLINTH AREA: 108.88 Sq Yards or760 Sq Fts. Sy No.570	01-11-2024	Rs.3,07,087/- As On 07.01.2025 Charges Extra
16	HL-3378	Sri SYED SATTAR S/O.SYED AHMED #1/974,JANDA STREET GOOTY 515401	BOUNDED BY: EAST : House of Shamshad Begum WEST : NH-7 Road NORTH House of G Krishna SOUTH Malige of S.Shamshad Begum SITE AREA East-West : North side 36 fts ,south side25 fts North- South : East side 19 fts west side 22 fts PLINTH AREA: 69.47 Sq Yards or 625.25 sq fts. Sy No.570/1	01-11-2024	Rs.7,54,244/- As On 07.01.2025 Charges Extra
17	HL-3231	Sri Tapela Balaji s/O Tapila Hussianappa 2.M Kahaja S/o Andul Nabi Sab #7/1915, S.C. COLONY GOOTY - 515401	BOUNDED BY: EAST : Road WEST : Municipal Office Rastha NORTH:House of Rangamma #7/1916 SOUTH :House of Mohammed Rafi #7/1914 SITE AREA East-West : 43fts or 13.04 mtrs, North- South : 18 fts or 5.16 mtrs PLINTH AREA: 86 Sq Yards or774 Sq Fts. Y No.570/1	01-11-2024	Rs.6,90,320/- As On 07.01.2025 Charges Extra
18	HL-3617	1.Sri A Jangam Gopal S/o J China Narayana 2.Sri J Kiran Kumar S/o J Gopal 3. J Pawan Kumar S/O J Gopal #10/ 386 Chembula bavi Street Gooty-515 401	BOUNDED BY: EAST : House Belongs to V Krupa Sujatha & V Lakshmi Devamma WEST Sandu Rastha NORTH : Open Place Belongs To U Thimmappa SOUTH : Sandu Rastha SITE AREA East-West : 27 ½ fts or 8.95 mtrs North- South : 23 fts or 8.34 mtrs PLINTH AREA: 156.93 Sq Yards or 1073.5 Sq Fts. Sy No.570/1	01-11-2024	Rs.4,01,509/- As On 07.01.2025 Charges Extra
19	HL-3270	Sri M Narayana M/o M Masthanamma #7/984-A ,TDP Road Sai Baba Talkies Area Gooty 515 401	BOUNDED BY: EAST :My Open Place WEST : 33fts Road NORTH : House Of Kongajula Sarojamma & Narayanamma SOUTH : My Own Site SITE AREA East-West : 32 fts or 9.78mtrs North- South : 16 fts or 4.78mtrs PLINTH AREA: 56.88 Sq Yards or512 Sq FtsSY NO.575	01-11-2024	Rs.7,41,330/- As On 07.01.2025 Charges Extra
20	HL-3416	Sri Y Kareemulla S/o Y Nabi Rasool #1/1069 Janda Street Gooty - 515401	BOUNDED BY: EAST : Rastha WEST : Sandu NORTH : DR Paandu Rangaiah Shed, Chinthalaiah Place SOUTH : House & Open place belongs To Basheer SITE AREA East-West : 37.5 fts or 11.38 Mts North-South : 31.5 fts or 3.18 Mts PLINTH AREA131.25 Sq Yards or 1181 Sq Fts. Sy No.570/1	01-11-2024	Rs.16,31,841/- As On 07.01.2025 Charges Extra
21	HL-2973	Smt J.Lallithamma W/o J.Shanakar # 8/1631-B Guntakal Road Gooty -515401	BOUNDED BY: EAST : PLOT NO.1 BELONGS TO J.SUMALATHA WEST : ROAD NORTH : RAMANJI NEYULU PROPERTY SOUTH : ROAD SITE AREA East-West : 32 ½ fts or9.86 mtrs North- South : EAST SIDE 33.75 fts or 10.24 mtrs , WEST SIDE 33.75Fts PLINTH AREA 120.52 Sq Yards or 1080.62 Sq Fts. Sy No.298/A2	01-11-2024	Rs.75,634/- As On 07.01.2025 Charges Extra
22	HL-3491	Sri Y Mynuddin S/o Y Nabi Rasool #1-1073 Janda Street, Gooty- 515 401	BOUNDED BY: EAST : House Belongs to Allabakash WEST : House Belong to Dowla NORTH : Road SOUTH : House Belongs to Karimulla SITE AREA East-West : 15 fts or 4.55 mtrs North- South : 30 fts or 09.10 mtrs PLINTH AREA 50 Sq Yards or 450 Sq fts.SY NO 570/1	01-11-2024	Rs.15,52,201/- As On 07.01.2025 Charges Extra
23	HL-3233	Smt S.Lakshmi Narayanamma W/o S Ramachandra #4/72,Yeallamma Temple street Gooty - 515401	BOUNDED BY: EAST : Rastha WEST : House Belongs To G Murali Mohan NORTH : House Belongs To Brahmaiah SOUTH : House Belongs To B Pulla Reddy SITE AREA East-West : 18 fts or 5.64 mtrs North- South : 13 fts or 3.64 mtrs PLINTH AREA 30 Sq Yards or 270 Sq Fts. Sy No.570	01-11-2024	Rs.73,217/- As On 07.01.2025 Charges Extra
24	HL-3125	Sri G.Murali Mohan S/o G.kotappa #4/67Fort, Gooty - 515401	BOUNDED BY: EAST : House of Kotappa WEST : Rasta NORTH : House of Nagaiah SOUTH : House of Ranga SITE AREA East-West : 23 fts or 6.97 mtrs North- South : 29.5 fts or 8.94 mtrs PLINTH AREA 75.64 Sq Yards or 680 Sq Fts. Sy No.570	01-11-2024	Rs.94,313/- As On 07.01.2025 Charges Extra
25	HL-3715	Sri Shaik Nishad W/o M Noor Alikhan #7/1534,1535 Asha Nagar Gooty- 515 401.	BOUNDED BY: EAST : Plot No.2 WEST : Road NORTH : Plot Belongs to mandi Noor Ali Khan SOUTH : Plot Belongs To Rangaiah SITE AREA East-West : 40 fts or 12.14 mtrs North- South : 20 fts or 6.07 mtrs PLINTH AREA 88.88 Sq Yards or 1600 Sq feets.SY NO.577/C	01-11-2024	Rs.16,61,126/- As On 07.01.2025 Charges Extra
26	HL-3004	Sri P B Ramanjineyulu S/o P B RangaNayakulu #8/3 Near RDT School Kalluru - 515774	BOUNDED BY: EAST : Road WEST : Sri Anjaneya Swami Manyam NORTH: House Belongs To Masood SOUTH :House Belongs To Sathya Narayana SITE AREA East-West : 39 fts or 11.895 mtrs North- South : 16 ¾ fts or 5.108mtrs PLINTH AREA 72.58 Sq Yards or 653 Sq Fts. Sy No.186	01-11-2024	Rs.92,393/- As On 07.01.2025 Charges Extra
27	HL-3356	1.Sri P G Sitha Ramudu S/o P G Narayana 2.Sri G Ramesh S/o P G Sitha Ramudu 3.Sri PG Raghu Varma S/o P G Sitha Ramudu #6/219 & 6/220 Kalluru-515 774.	BOUNDED BY: EAST : Plot no.63 WEST : Place belongs to LS Narayana Rao NORTH:Road SOUTH :Plot no.66&67 SITE AREA East-West : 40 fts or 12.200 mtrs North- South : 33 fts or 10.065 mtrs PLINTH AREA 146.66 Sq Yards or 1320 Sq fts. Sy No.171/2	01-11-2024	Rs.8,36,745/- As On 07.01.2025 Charges Extra
28	HL-2619	Smt D Kowsalya W/o D Sreenivasulu #1-31Railway Station Road Garladinne Village Mandal Anantapur Dist- 515 731	BOUNDED BY: EAST : Same No.B Open Place of Venkata Reddy WEST : Bandi Rastha NORTH Plot Belongs to Chitmbaramma SOUTH : Plot Belongs to Mestri Naik SITE AREA East-West : 57 fts or 17.385 mtrs North- South : 15 fts or 04.575 mtrs PLINTH AREA 95 Sq Yards or 855 Sq fts	01-11-2024	Rs.9,32,088/- As On 07.01.2025 Charges Extra
29	HL-3262	Smt K Haseena W/o K Ismail #20/297-A2 Hanumesh Nagar, Guntakal- 515 801	BOUNDED BY: EAST : House Belongs to Chand Basha WEST : RoadNORTH : Road SOUTH : House belongs to Pamidi AllabakashSITE AREA East-West : 39 fts or 11.895 mtrs North- South : 13 fts or 03.965 mtrs PLINTH AREA 56.33 Sq Yards or 169 Sq fts Sy No.435.	01-11-2024	Rs.2,94,050/- As On 07.01.2025 Charges Extra
30	HL-3208	Sri K.SuryaNarayana Reddy S/o k Obula Reddy #7/1844-A,Maruthi Nagar Gooty - 515401	BOUNDED BY: EAST : Place Of Government WEST : Road SOUTH : RoadNORTH :Plot No 189 SITE AREA East-West : North side 56.50 Fts South Side 42 fts North- South East Side 21 Fts West Side 33 Fts PLINTH AREA 147.75 Sq Yards or 1390.20 Sq Fts.SY NO.587/2	01-11-2024	Rs.6,49,004/- As On 07.01.2025 Charges Extra
31	HL-3126	Sri S.Nazeer Khan S/o S Mahaboob Khan #16-401 Uma Nagar Anantapur 515 001.	BOUNDED BY: EAST : 6 feets Sandu Rastha WEST : Plot Belongs to Chitra Thimmappa SOUTH : Plot Belongs to Balappa NORTH :Plot Belongs to Pala Chenna Reddy SITE AREA East-West : 35 fts or 10.67 mtrs North- South 12 fts or 03.72 mtrs PLINTH AREA 46.66 Sq Yards or 420 Sq fts Sy No.1924/3	01-11-2024	Rs.3,65,073/- As On 07.01.2025 Charges Extra
32	HL-3393	1. Sri P.Ghouse Moddin S/o P.Yasin sab 2. Smt.P.Mabunni D/o Hafija Bee # 4/1-633-1 Indira Nagar, Anantapur- 515 001	BOUNDED BY: EAST : Alfred place WEST : House Belongs to subba rathnmma SOUTH : Hut of Marembi NORTH :Road SITE AREA East-West : 27 fts or 8.19 mtrs North- South 15 fts or 4.55 mtrs PLINTH AREA 45Sq Yards or 405 Sq Fts. Sy NO.94 & 95.	01-11-2024	Rs.13,14,161/- As On 07.01.2025 Charges Extra
33	HL-3108	Sri C Narayanappa S/o C Singappa # 17/813 A Thilak Nagar Guntakal - 515801	BOUNDED BY: EAST : House Belongs To Ramanj ineyulu WEST : Road SOUTH : Place Belongs To H Nazeer NORTH:House Belongs To Brahmaiah Shetty SITE AREA East-West : 21 fts or 6.40 mtrs North-South 30 fts or 9.14 mtrs PLINTH AREA 70 Sq Yards or 1260 Sq Fts SY NO.187/A1	01-11-2024	Rs.4,13,910/- As On 07.01.2025 Charges Extra
34	HL-3637	Smt A.Chinna Naramma W/o A Ramaiah #4/98 Yeguvapalli Village Kalluru - 515774	BOUNDED BY: EAST : Plot Belongs To Avula Hanumanthu WEST : Plot No 16 SOUTH : 20 Fts Road NORTH Place Belongs To B Peddanna SITE AREA East-West : 33 fts or 10.065 mtrs North- South 40 fts or 12.200 mtrs PLINTH AREA 146.66 Sq Yards or 1320 Sq Fts Sy No.237/2.	01-11-2024	Rs.4,42,760/- As On 07.01.2025 Charges Extra
35	HL-225	Smt.G.Sailaja D/o.G.Venkata Ramudu # 17/250 SS Palli Gooty RS-515402	BOUNDED BY: EAST House Belongs To C S Narayana WEST : House Belongs To Lakshmi Naryana NORTH : Road SOUTH : Open Place of Gopal SITE AREA East-West : 15 fts or 04.55 mts North- South :35 fts or 10.61 mts PLINTH AREA: 58.33 sq yrds or 270 sq fts SY NO-216/A1	01-11-2024	Rs.4,11,783/- As On 07.01.2025 Charges Extra
36	HL-439	Smt.T.Jarina Begum W/o.T.P.Mahaboob Peeran # 19/437-Horeb Church Area Gooty RS-515402	BOUNDED BY: EAST Road WEST : House Belongs To Guru Shankar NORTH : House Belongs to Golla Venkatesh SOUTH : Plot of Kuppa SwamySITE AREA East-West : 35.5 fts or 10.79 mts North-South :19 fts or 5.76 mts PLINTH AREA: 156.94 sq yrds or 1405 sq fts SY NO-210	01-11-2024	Rs.20,22,731/- As On 07.01.2025 Charges Extra
37	HL-423	Sri.N.Nagaraju S/o N Lakshmanna #19/1711,Sundaraiah Colony Gooty RS-515402	BOUNDED BY: EAST: Open Place of Vannur Sab WEST : Road NORTH : Plot of Sattar SOUTH : Plot of Nabi Rasool SITE AREA East-West : 27 fts or 8.19 mts North- South :24 fts or 7.28 mts PLINTH AREA: 73sq yrds or 648 sq fts SY NO-203/B1	01-11-2024	Rs.6,70,506/- As On 07.01.2025 Charges Extra
38	HL-406	Sri.D.Chinna Babu S/o D Penukonda D No-17/815 Kurnool Road Gooty RS-515402	BOUNDED BY: EAST: Open Place of Ramama Rao WEST: House Belongs to PV Pushpa LeelaNORTH:House Belongs to Ranga rao and Hari BabuSOUTH:Kurnool RoadSITE AREAEast-West : 30 fts or 9.10 mts North- South :90 fts or 27.315 mts PLINTH AREA: 300sq yrds or 4722 sq fts SY NO-230/2	01-11-2024	Rs.28,08,043/- As On 07.01.2025 Charges Extra
39	HL-407	1.Sri.S.Akthar Hussain S/O.S.Khadar Hussain D no 19/658 Near Rawoof Makan BM Street Gooty RS-515402	BOUNDED BY: EAST: House Belongs To Iqbal WEST:RasthaNORTH: Open Place of ObulammaSOUTH:Street RoadSITE AREAEast-West : 45 fts or 13.68 mts North- South :18.3/4 fts or 5.68 mts PLINTH AREA: 91.25sq yrds or 2447 sq fts SY NO-209	01-11-2024	Rs.19,50,711/- As On 07.01.2025 Charges Extra
40	HL-434	Smt.C.Suvarna W/o C Suresh D no 19/1693-a Sundaraiah Colony Gooty Rs-515402	BOUNDED BY: EAST: Plot no.48 WEST: Plot No.50NORTH: RasthaSOUTH: Plot no.33SITE AREAEast-West : 16.5 fts or 5.00 mts North- South :40 fts or 12.12 mts PLINTH AREA: 73.33sq yrds or 660 sq fts SY NO-203/C	01-11-2024	Rs.14,97,809/- As On 07.01.2025 Charges Extra
41	HL-379	Sri.M.Ram Mohan S/o M Lala Swamy #17/257 SS Palli Gooty RS- 515402	BOUNDED BY: EAST: Plot no.23 WEST:Plot No.21 NORTH:Road SOUTH:RoadSITE AREAEast-West : 20 fts or 6.06 mts North- South :54 fts or 16.38 mts PLINTH AREA: 120sq yrds or 1000 sq fts SY NO-215/A	01-11-2024	Rs.8,46,704/- As On 07.01.2025 Charges Extra
42	HL-258	Smt Golla Radha W/o.C.Venkata Narayana # 17/546 SS Palli Gooty RS-515402	BOUNDED BY: EAST:House Belongs To C Venkatanarayana WEST: House Belongs To Subramanyam NORTH:Road SOUTH:RoadSITE AREAEast-West :21.5 fts or 7.16 mts North- South :35.5 fts or 11.83 mts PLINTH AREA: 84.85sq yrds or 763 sq fts SY NO-228/B	01-11-2024	Rs.1,97,207/- As On 07.01.2025 Charges Extra
43	HL-183	Sri.K.Sreenivasulu S/o K Chennappa # 19/1697-B Sundaraiah Colony Gooty RS-515402	BOUNDED BY: EAST: Plot No 67 WEST: Plot No 65NORTH: Plot No 92SOUTH:RoadSITE AREAEast-West :16.5 fts or 5.05 mts North- South :40 fts or 12.12 mts PLINTH AREA: 73.33sq yrds or 660 sq fts SY NO-203/C	01-11-2024	Rs.62,688/- As On 07.01.2025 Charges Extra
44	HL-513	Sri.UllasaPouda Riazuddin S/o.U.Mohammed Hussain #9/1024-Near,Old Andhra Bank Gooty RS-515402	BOUNDED BY: EAST: House Belongs to U Md Rafi, WEST: Main RoadNORTH:Road SOUTH:Own MaligaSITE AREAEast-West :11 fts or 3.33 mts North-South:16.5 fts or 5.0 mts PLINTH AREA: 20.16 sq yrds or 182 sq fts SY NO-209/A	01-11-2024	Rs.9,25,634/- As On 07.01.2025 Charges Extra
45	HL-328	Smt.J Shakuntala W/o. J.Surya narayana #15/413 Pathikonda Road Gooty RS-515402	BOUNDED BY: EAST: Road WEST:Barrial Ground NORTH:Road SOUTH: House Belongs To JayaramuduSITE AREAEast-West :40 fts or 12.13 mts North- South:18 fts or 5.46 mts PLINTH AREA: 80 sq yrds or 720 sq fts SY NO-244/A2	01-11-2024	Rs.5,09,303/- As On 07.01.2025 Charges Extra
46	HL-397	Sri.K C Hanumanthu S/o KC Pullanna # 5/205 Pedda Masid back side Gooty RS-515402	BOUNDED BY: EAST: House Belongs to Gopal setty WEST: House Belongs to Adivanna NORTH: House Belongs to Venkatesu SOUTH:RoadSITE AREAEast-West :19 fts or 5.77 mts North- South:28 fts or 8.51 mts PLINTH AREA: 59.11sq yrds or 532 sq fts SY NO-243	01-11-2024	Rs.2,70,083/- As On 07.01.2025 Charges Extra
47	OD-31	Sri. S Khadeer S/o S Khajamiya #16/552 Bandimotu Street Gooty Rs 515 402	BOUNDED BY: EAST: House Belongs to Hussian Peeran WEST: Rastha NORTH: House Belongs to Hussian Peeran SOUTH: House Belongs to Rabiya bee SITE AREAEast-West : 37.50 fts or 11.37 mtrs North- South : 16 fts or 05.00 mtrsPLINTH AREA: 66.66 Sq Yards or 600 Sq feets SY NO-208/B	01-11-2024	Rs.9,36,741/- As On 07.01.2025 Charges Extra
48	OD-32	Sri.Achuthan Govinda Rajulu S/o GovindaRajulu #6/900/70 Rajivu Colony Guntakal 515 801	BOUNDED BY: EAST: Open Place Belongs to Jan WEST: 40 feet Road NORTH: House Belongst G A Vasan SOUTH: House Belongs to Jan SITE AREA Item No 1: East-West : 53 feets 16.15 mtrs North- South :20 fts or 6.06 mts Item No.2 East-West : 8.5 or 2.59mtrs North – South : 10 fts or 3.048 mtrsPLINTH AREA: 117.77 Sq Yards or 1060 Sq fts .SY NO-401	01-11-2024	Rs.9,28,984/- As On 07.01.2025 Charges Extra
49	OD-33	Sri.S Kantha Raj S/o Kuppu Swamy Siddappa Prop. Karthick Chem Chem #12-3-921 Vidyuth Nagar Anantapur Dist 515 001	BOUNDED BY: EAST: Plot No-19 Dno.12 WEST: Plot No.17 Dno.12-3-920 House NORTH: TS No-282 Land SOUTH: 30 feet Road SITE AREAEast-West :70 fts or 21.336 mts North- South :40 fts or 12.19 mts PLINTH AREA: 311.11 Sq Yards or 2800 Sq feetsSY NO-278/1	01-11-2024	Rs.10,09,365/- As On 07.01.2025 Charges Extra

The Borrower having failed to repay the amount notice hereby given to the borrower and the public in general that the undersigned has taken possession of the property described herein above in exercise of the powers conferred on him under section 13 (4) of the said Act. Read with rule 8 of the said Rules of the day of 31st December 2024. The borrower in particulars and public in general use here by caution not to deal with the property and any dealing with the property will be subjected to the charge of the Gooty – Co- Op Town Bank Ltd, Gooty for an amount stated above with further interest and cost. All the part and parcel of building property fully described above with in the limits of Entire Anantapur Dist with in the Sub-Registration of Anantapur District.

Date.09.01.2025
Place.Gooty

Sd/- Authorized Officer,
The Gooty Co Operative Town Bank Ltd Gooty.,

సంక్షిప్త వార్తలు

ఆయుష్మాన్ భారత్‌పై సమావేశం

కణేకల్లు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అమలు పరుస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డీసీహెచ్ఎస్ రవిపాల్ వైద్యులను ఆదేశించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో గురువారం సాయంత్రం ఆయన వైద్యులతో సమావేశమై మాట్లాడారు. ప్రధానంగా రోగి పూర్తి సమాచారాన్ని డిజిటల్ మిషన్ యాప్‌లో ఒకసారి నమోదు చేస్తే.. ఒక గుర్తింపు నంబరు వస్తుందని, దాన్ని భారతదేశంలో ఏ ఆస్పత్రికి వెళ్లినా సదరు నంబరుతో రోగి స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దీన్ని వైద్యులంతా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ప్రబలుతున్న కొత్త వైరస్ పట్ల ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని తెలిపారు. వైద్యులు శిరీష, చంద్రశేఖర్, జయశ్రీ, రాజు, హర్షవర్ధన్, షరీఫ్ పాల్గొన్నారు.

సీహెచ్‌సీ తనిఖీ

ఉరవకొండ: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపీ కౌంటర్, ఓపీ విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ఎన్‌వీఎస్ చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

తాడిపత్రి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావివెంకటాంపల్లి వద్ద బుధవారం రాత్రి బైపాస్‌రోడ్డు పనులు చేస్తున్న వర్కర్ సునీల్‌కుమార్‌పాండేపై గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు దాడిచేశారని రూరల్ పోలీసులు తెలిపారు. రోడ్డు పనులు నిర్వహిస్తున్న సునీల్‌కుమార్‌పాండేను ద్విచక్రవాహనంలో నలుగురు వ్యక్తులు వచ్చి రాళ్లతో కొట్టి సెల్‌ఫోన్ అపహరించుకెళ్లారని , బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

ముగ్గురిపై కేసు నమోదు

తాడిపత్రి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కలూరు గ్రామసమీపంలో గురువారం రేణుక అనే మహిళను ముగ్గురు వ్యక్తులు కొట్టి మెడలో ఉన్న బంగారు చైను, కమ్మలు లాక్కెళ్లారు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదుచేసిందని రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. రేణుక చుక్కలూరు వద్దకు పనులకు వెళ్లేందుకు ఆటోకోసం వేచి ఉండగా గన్నెవారిపల్లికి చెందిన వీరాంజనేయులు మరో ఇద్దరు స్కార్పియోలో వచ్చి ఆమెను ఎక్కించుకుని కొద్దిదూరం తీసుకెళ్లారు. అక్కడ ఆమెను కొట్టి చైను, కమ్మలు తీసుకువెళ్లారు. వీరిమధ్య ఆర్థిక లావాదేవీలు, పాత మనస్పర్థలు ఉన్నాయని, ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మృతి చెందిన గొర్రెల పరిశీలన

శెట్టూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బొమ్మలింగ అనే గొర్రెల కాపరికి చెందిన పది గొర్రెలను బుధవారం రాత్రి కుక్కలు దాడి చేసి చంపేశాయి. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు, పశువైద్యులు గురువారం మృతి చెందిన జీవాలను పరిశీలించారు. సుమారు రూ.లక్ష మేర నష్టపోయామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత రైతుకు ఆర్థిక సాయం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని అధికారులు పేర్కొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఇబ్బంది పడుతున్న శెట్టూరు మండలం లక్ష్మంపల్లికి చెందిన బోయ సరస్వతమ్మకు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బద్దేనాయక్ ఆర్థికసాయం చేశారు. ఆమె ఇబ్బందిని గ్రామ యువకుల ద్వారా తెలుసుకున్న బద్దేనాయక్ గురువారం ఆ గ్రామానికి వెళ్లి ఆమె కుమారుడు అశోక్‌కు రూ.15 వేలు నగదును అందించారు. ప్రస్తుతం సరస్వతమ్మ అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కార్యక్రమంలో మాకొడికి పాఠశాల ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ, లక్ష్మంపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

పెద్దవడుగూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. గోపురాజుపల్లిలో ఇళ్ల మీదుగా విద్యుత్ లైన్ వెళ్లడం వల్ల గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యుత్ వైర్లు మార్చేందుకు అయ్యే ఖర్చు కూడా తానభరిస్తానని ముందుకు వచ్చినా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని చిత్రచేడు సర్పంచు రాము వాపోయారు. అలాగే గోపురాజుపల్లి నుంచి మొలకతాళ్ల గ్రామానికి వెళ్లే పూర్వం నుంచి ఏర్పాటైన రహదారికి ముళ్లకంచె అడ్డువేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్య పరిష్కరించాలని అన్నారు. అనంతరం ఆయాశాఖల అధికారులు మండలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి నివేదికలు సభ్యులకు వినిపించారు. ఎంపీడీఓ నరసింహారెడ్డి, తహసీల్దార్ ఉషారాణి, ఏపీఓ పుల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు షురూ..

- తాగునీటి పథకాలపై మంత్రి కేశవ్ ప్రత్యేక శ్రద్ధ
- మూడు నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు


ఉదిరిపికొండ వద్ద జరుగుతున్న పైపులైన్ పనులు

ఉరవకొండ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చాలన్న సంకల్పంతో కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు చేపట్టిన ప్రత్యేక పైపులైన్ నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పనులకు భూమిపూజ చేసిన మూడు రోజులకే అధికారులు పనులు మొదలుపెట్టారు. రూ.16.35కోట్ల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద ఉరవకొండ వరకూ 17కి.మీల మేర పైపులైన్ నిర్మాణ పనులతో పాటు 4లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన సంపును నిర్మించ నున్నారు. ఆయా పనులు శరవేగంగా సాగుతున్నాయి. మూడు నెలల్లోపు వాటిని పూర్తి చేసేలా, అధికారయంత్రాంగం ముందుకు సాగుతోంది. మంత్రి ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే రోజుకు 20లక్షల లీటర్ల నీరు అదనంగా సరఫరా కానున్నాయి.

వైసీపీ హయాంలో ఉత్తుత్తి టెండర్లు

గత వైసీపీ హయాంలో ఉత్తిత్తి టెండర్లతో ఐదేళ్లు కాలయాపన చేశారు. ఐదేళ్లూ ఈ పథకాన్ని ప్రచారం కోసమే వాడుకున్నారు. కనీసం ఒక్క నిర్మాణం కూడా ముందుకు సాగలేదు. ఎన్నికల సమయంలో ఉరవకొండలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉండడంతో ఓట్ల కోసం టీడీపీ పనులను అడ్డుకున్నారని ప్రచారం సైతం చేశారు. గత వైసీపీ హయాంలో జలజీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా నిధులు కేటాయింపు తక్కువగా ఉండడం తో ఆ పనులు ప్రారంభం కాలేదు. కూటమి వచ్చాక మంత్రి కేశవ్ చొరవ తీసుకుని సీఎం అనుమతితో ఆ టెండర్లు కొనసాగేలా చర్యలు చేపట్టారు.

మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు

సంపు, పైపులైన్ నిర్మాణం పనులు మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే సంపు, పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇక నీటి ఎద్దడి లేకుండా చూస్తాం. మంత్రి ఆదేశంతో తాగునీటి పథకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.

- సఫ్రీన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- అధికారులకు ఎమ్మెల్యే అశ్మిత్ రెడ్డి ఆదేశం


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రానున్న వేసవిలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని గన్నెవారిపల్లి పంచాయతీలోని పలు వార్డుల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీరు, డ్రైనేజీ సమస్య అధికంగా ఉన్నాయని, పరిష్కరించాలని కోరారు. దీంతో ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయానికి వెళ్లి అక్కడ అధికారులతో మాట్లాడారు. గన్నెవారిపల్లి పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, వాటిని ఎలా తీర్చగలమని చర్చించారు. వచ్చేది వేసవికాలమని, తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని సూచించారు. అక్కడ దాదాపు 4ట్యాంకులు ఉన్నాయని, వాటిలో ఒక్కటిమాత్రమే పనిచేస్తుందని, మిగతావి పనిచేయడం లేదని అన్నారు. వాటిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందేటట్లు చూడాలన్నారు. ఏవైనా మరమ్మతులు కాకపోతే వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రైనేజీ సమస్య కూడా ఎక్కువగా ఉందని, ఈ పంచాయతీకి డంపింగ్‌యార్డు లేకపోవడంతో కొందరు ఎక్కడ బడితే అక్కడ చెత్త వేస్తున్నారని తెలిపారు. డంపింగ్‌యార్డు కోసం స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు కదిరి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు చింబిలి వెంకటరమణ, జిల్లా పార్లమెంట్ కార్యవర్గ సభ్యుడు చింబిలి ప్రసాద్‌నాయుడు, కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డి, నాయకులు మధు, రాము, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంగోపాల్‌రెడ్డి, ఏఈ ప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి: కాంగ్రెస్


విడపనకల్లులో అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల నిరసన

ఉరవకొండ/గుంతకల్లు టౌన్/విడపనకల్లు జనవరి 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో అంబేడ్కర్‌ను ఉద్దేశించి కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకించాలన్నారు. అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్యాళ్ల ప్రసాద్, అబ్బాస్, శీనా, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గుంతకల్లు కాంగ్రెస్ నాయకులు అమిత్‌షా పదవికి రాజీనామా చేయాలని కోరుతూ కసాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. నాయకులు తగరం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఇక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం మహేంద్ర, నాయకులు వినతి పత్రం అందజేశారు. విడపనకల్లు మండలకేంద్రంలోనూ కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ముందుగా స్థానిక బస్టాండ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత నిరసన తెలిపారు. పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి వై.మధుసూదన్‌రెడ్డి నాయకులు సోని శీనా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పామిడి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న గురువారం ప్రకటనలో తెలిపారు. మండలస్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరవ్వాలన్నారు. ప్రజాప్రతినిధులు కూడా తప్పక హాజరవ్వాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

గుంతకల్లు టౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక రామాంజనేయులు ఆధ్వర్యంలో సుమారు 200 మంది మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరల పంపిణీ జరిగింది. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ... పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే పారిశుధ్య కార్మికుల సేవలు మరవలేనివన్నారు. సంక్రాంతి సందర్భంగా చీరలు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, తహసీల్దారు రమాదేవి, వన్‌టౌన్ సీఐ మనోహర్, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ, ఉపాధ్యక్షుడు దశరథరామ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పుష్పాంజలి, జిల్లా అధ్యక్షుడు మహదేవ్, ప్రచార కార్యదర్శి చాబల రామాంజనేయులు, సభ్యులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు

గుంతకల్లు టౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశికి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రంగయ్య తెలిపారు. ఆలయంలో గురువారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి వైకుంఠ ఏకాదశి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 7గంటల నుంచి స్వామివారి సర్వదర్శనం ప్రారంభమవుతుందన్నారు. రాత్రి 11 గంటల వరకు స్వామి వారిని దర్శించుకోవచ్చన్నారు. ఉత్తరం ద్వారం గుండా మూడు రోజుల పాటు స్వామి వారిని దర్శనం చేసుకునే సౌకర్యం కల్పించామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి,కోశాధికారి గుండాసుధాకర్ గుప్తా, సభ్యులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తిలో గల రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి కి ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగురంగుల దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా రంగనాథ స్వామివారిని, పద్మావతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. ఉత్తర ద్వారం గుండా రంగనాథస్వామిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలిరానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ అధికారి తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే ప్రాణాలకు ముప్పుతప్పదని ఆర్టీవో రమేష్‌బాబు తెలిపారు. పట్టణంలో గురువారం ఆర్టీటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ చేశారు. అంబేడ్కర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని విద్యార్థుల, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంవీఐ లహరి, పట్టణ ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్, కళాశాల, ఆర్టీటీ సిబ్బంది పాల్గొన్నారు.

సహకార వ్యవస్థ బలోపేతానికి కేంద్రం చర్యలు

ఉరవకొండ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని పీఏసీఎస్ వద్ద గురువారం ఆయన నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్‌పై రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని సేవలను కంప్యూటరీకరణ చేయడం జరిగిందన్నారు. రైతులు సకాలంలో రుణాలను చెల్లించి, సహకార సొసైటీల బలోపేతానికి తోడ్పాటు నందించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు అనంతపురం మేనేజర్ కృష్ణారెడ్డి, పర్సన్ ఇన్‌చార్జి రవికుమార్ సీఈవోలు మహమ్మద్ గౌస్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

పుట్లూరు, జనవరి9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటికుంట్లలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నరసింహులు అనే వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడి వద్ద నుంచి 52మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పత్తి పంటల పరిశీలన


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

పెద్దవడుగూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిడుతూరు గ్రామానికి చెందిన సుంకమ్మ, ఎస్తేర్ రాణి, వెంకటరామిరెడ్డి అనే రైతులు సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పత్తి పంటను గురువారం సాయంత్రం హ్యాండ్లూమ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీత, కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల ద్వారా సురక్ష, సూరజ్ నూతన వంగడాలను సాగుచేయడం వల్ల ఎకరాకు 10క్వింటాళ్ల మేర దిగుబడి వస్తోందని రైతులు అధికారులకు తెలియజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులతో నూతన, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో తెచ్చి ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. తహసీల్దార్ ఉషారాణి, ఏఓ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన జేసీ క్రికెట్ టోర్నీ


మ్యాచ్‌లను తిలకిస్తున్న జేసీపీఆర్

తాడిపత్రి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జేసీ క్రికెట్ టోర్నమెంట్ నాలుగో రోజైన గురువారమూ కొనసాగింది. క్రికెట్ మ్యాచ్‌లను మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన మొదటిమ్యాచ్‌లో విరాట్ లెవన్ , రఘు లెవన్ జట్లు తలపడ్డాయి. విరాట్ లెవెన్ జట్టు 48పరుగులు సాధించగా.. అనంతరం బ్యాటింగ్ చేసిన రఘులెవెన్ జట్టు 49 పరుగులు సాధించి విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో యోయో స్ట్రైకర్స్, పాట్రన్స్ జట్లు పోటీపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన యోయో జట్టు 89పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాట్రన్స్ జట్టు 58పరుగులు చేసి ఓడిపోయింది. మూడోమ్యాచ్‌లో మదీనా లెవెన్, సుధీర్ లెవెన్ జట్లు పోటీపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మదీనా జట్టు 70పరుగులు చేసింది. సుధీర్ జట్టు 66పరుగులు సాధించి ఓడిపోయింది. నాలుగో మ్యాచ్‌లో చిన్నపొలమడ, శ్రీరామకోటి జట్లు పోటీపడ్డాయి. చిన్నపొలమడ జట్టు 91పరుగులు సాధించింది. శ్రీరామకోటి జట్టు 43పరుగులు సాధించి ఓటమిపాలైంది. వీటితో పాటు మరో రెండు మ్యాచ్‌లు జరిగాయని నిర్వాహకులు సుధీర్, విజ్జి, కందన్ తెలిపారు.

వడ్డే ఓబన్న జయంతికి తరలిరండి


యాడికిలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం

గుత్తి/ గుమ్మఘట్ట/ యాడికిజనవరి 9(ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటు చేసిన వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఈనెల 11వ తేదీన జరగనున్నాయని, విజయవంతం చేయాలని సూర్య వంశ వడియరాజుల సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా జరిపేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమన్నారు. జిల్లాకేంద్రంలో నిర్వహించే జయంతికి వడ్డెర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సంఘం మండల అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు పాల్గొన్నారు. అలాగే యాడికి మండలకేంద్రంలో వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడంపై వడ్డెర కార్మిక సంఘం నాయకుడు బొట్టు శేఖర్ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సంఘం నాయకులు మధురాజు, రాము పాల్గొన్నారు. ఇక గుమ్మఘట్ట మండలం గోనబావిలో వడ్డెర్ల సంఘం నాయకులు దుర్గేష్, అంజినప్ప, వెంకటేశులుతో పాటు మరికొంతమంది హర్షం వ్యక్తం చేశారు.

సర్వేలను వంద శాతం పూర్తిచేయాలి

గుత్తి, జనవరి9(ఆంధ్రజ్యోతి):కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలు, జీవనోపాధుల మెరుగుదల కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలను వంద శాతం పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మియా సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన సచివాలయ ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే, ఎంఎస్ఎంఈ, డబ్ల్యూహెచ్, జియో ట్యాగింగ్, ఎన్‌పీసీఐ లింక్, ఎంప్లాయిస్ సర్వే, తదితరాలను త్వరితిగతిన పూర్తిచేయాలని తెలిపారు.

ఉపాధి పనుల్లో కూలీల శాతాన్ని పెంచాలి

రాయదుర్గంరూరల్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో జరిగే ఉపాధిహామీ పనులకు కూలీల శాతం పెంచాలని ఎంపీడీఓ కొండన్న ఉపాధిసిబ్బందికి సూచించారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఆయన ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం గ్రూప్‌ల వారీగా ఉపాధి పనులను కల్పిస్తున్నట్లు తెలిపా రు. మండలంలో పూర్తి కాని గోకులం షెడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈసీ భారతి, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

గుత్తిరూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, టీడీపీ మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆయన మండల టీడీపీ నాయకులతో సమావేశమై పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఏ పార్టీలోనూ లేని విధంగా టీడీపీలో మాత్రమే కార్యకర్తలకు బీమా ఉంద న్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తల్లో ధీమా నెలకొంటుందన్నారు. సభ్యత్వం వల్ల బీమాతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. కనుక ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వ నమోదును చేయించుకోవాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుపై సమావేశం

బెళుగుప్ప: టీడీపీ సభ్యత్వ నమోదుపై పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్ గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వ నమోదులో కొన్ని గ్రామాలు వెనుకబడి వున్నాయని, 12వ తేదీలోపు పూర్తి చేయాలని తెలిపారు. ప్రమాదబీమా పాలసీ పొందడానికి టీడీపీ మాత్రమే చర్యలు తీసుకుంటోందని అవగాహన కల్పించి మూడు రోజుల్లో సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని సూచించారు. నాయకులు పెద్ద తిప్పయ్య, లక్ష్మీనారాయణ, బాలాజీ, ప్రశాంత్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలేవి?

- నెలక్రితమే ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు
- ఇంతవరకు అక్రమార్కులపై చర్యలు శూన్యం

శెట్టూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి పనుల్లో అవినీతిని వెలికితీయడానికి సామాజిక తనిఖీల పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయితే వాటి వల్ల ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాజిక తనిఖీ నిర్వహించి నెలరోజులు గడుస్తున్నా.. అక్రమార్కులపై ఏ ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. ఆర్‌ఆర్‌ఎఫ్ కేసులు పెడతామని సామాజిక తనిఖీ అధికారులు చెప్పిన మాటలు నీటిపై రాతలుగా మిగిలిపోయాయి. మండల వ్యాప్తంగా ఉపాధి సిబ్బంది నుంచి రూ. 1.57 లక్షలు రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేసినా.. ఇంతవరకు ఆమేరకు చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక కనుకూరు పంచాయతీలోనే రూ. 20 లక్షలకు పైగా అవినీతి అక్రమాలు జరిగినా.. ఇంతవరకు జిల్లా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మండలంలో కిందిస్థాయి సిబ్బంది వంద రోజులు పనిచేయకున్నా బిల్లులు మాత్రం బినామీ కూలీల అకౌంట్‌లకు చెరవేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సామాజిక తనిఖీలో నిగ్గుతేల్చిన అక్రమార్కులపై చర్యలు చేపట్టి వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి

బెళుగుప్ప, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. సంస్కృతీసంప్రదాయాలకు అద్దం పట్టేలా రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు ఉంచి పూజలు చేశారు. భోగిమంటలు వేశారు. పలువురు విద్యార్థులు హరిదాసు వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. తహసీల్దార్ షర్మిల, టీడీపీ కన్వీనర్ పెద్ద తిప్పయ్య, నాయకుడు మల్లికార్జున, ప్రిన్సిపాల్ సుమ, కరెస్పాండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది చిన్నారుల తలపై భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. పీహెచ్‌సీలో వైద్యులు కార్తీక్ రెడ్డి, ప్రియాంకలు పోటీలను పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈవో మల్లారెడ్డి, హెచ్ఎం వెంకటప్రసాద్, ఎస్ఎంసీ ఛైర్మన్ రుద్రయ్య పరిశీలించి విజేతలకు బహుమతులను అందజేశారు.

కళ్యాణదుర్గంరూరల్: పట్టణంలోని వివేకానంద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంస్కృతీసాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు జరిపారు. భోగి మంటలు, గంగిరెద్దులు, విద్యార్థుల హరిదాసుల వేషధారణలు అలరించాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కరెస్పాండెంట్ సునీత సంగప్ప, అకడమిక్ ఛైర్మన్ నరసింహాచారి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలోని రాధాస్వామి విద్యాలయంలో స్కూల్లో వేడుకలను నిర్వహించారు. కరెస్పాండెంట్ టీ రాజు హెచ్ఎం సుశీల రాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని కొనకొండ్ల రోడ్డులో గల వివేకానంద ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు గాలిపటాలను ఎగుర వేశారు. పాఠశాల డైరెక్టర్ మంజునాథ్ కరస్పాండెంట్లు ఓంకార్, గురు, హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాడికి: సంక్రాంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని ప్యారడైజ్ హైస్కూల్లో, వేములపాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వేములపాడు స్కూల్లో ముఖ్యఅతిథిగా ఎంఈఓ కాశప్ప హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


బెళుగుప్పలోని శ్రీనివాస విద్యానికేతన్‌లో చిన్నారులపై భోగిపళ్లు పోస్తున్న తహసీల్దార్ షర్మిల


గుంతకల్లులోని వివేకానంద స్కూల్లో పండుగ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు


కళ్యాణదుర్గంలో వివేకానంద పబ్లిక్ స్కూల్లో పండగ సంబరాలు